RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 274 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, ఏప్రిల్,29, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 274 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, April, 29, 2026 | PAGES : 8 RS : 4 /- |


# ఫ్యూచర్ కోసమే.. సిటీ నిర్మాణం



- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన




హైదరాబాద్,తెలంగాణ దిశ : ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు.



## ఇండోనేషియాలో..
# రెండు రైళ్లు ఢీ
### 14మంది మహిళల దుర్మరణం

జకార్తాన్యూఢిల్లీ, ఏప్రిల్28 : ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలా ల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరు గుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొ న్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు పక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు.



## ట్రంప్‌పై హత్యాయత్నం.. నిందితుడికి
# జీవిత ఖైదు తప్పదా?

వాషింగ్టన్: వాషింగ్టన్‌లో జరిగిన వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం చేసిన నిందితుడిని ఫెడరల్ కోర్టులో హాజరుపరిచారు. అధ్యక్షుడిపై హత్యాయత్నం, రెండు ఆయుధాల చట్టం ఉల్లంఘనల కింద అతడిపై అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో దోషిగా తేలితే అతనికి జీవిత ఖైదు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శనివారం వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సమయంలో, కోల్ టోమస్ అలెన్ (31) అనే వ్యక్తి భద్రతను దాటుకుని వేదిక వైపు వెళ్తూ కాల్పులు జరిపాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అరెస్ట్ చేసి, అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. నిందితుడు అలెన్ క్యాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (క్యాల్‌టెక్) నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో పట్టభద్రుడయ్యాడు. అతను కంప్యూటర్ సైంటిస్ట్, పార్ట్‌టైమ్ టీచర్‌గా పనిచేస్తున్నాడు.





## సిక్కింలో మోదీ 'ఫుట్‌బాల్'
# సందడి

## రూ. 4 వేల కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టుల జాతర!

- సిక్కిం రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50 ఏళ్లు
- ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లిన ప్రధాని
- తన చిన్ని స్నేహితులతో ఫుట్‌బాల్ ఆటను ఎంజాయ్ చేశానన్న ప్రధాని

సిక్కిం: సిక్కిం రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ గ్యాంగ్‌టక్ వెళ్లారు. తన పర్యటన సందర్భంగా, ఈ ఉదయం పాల్జోర్ స్టేడియంలో యువతీయువకులతో కలిసి ప్రధాని ఫుట్‌బాల్ ఆడారు. ఎంతో బిజీగా ఉండే ప్రధాని... కాసేపు యువతతో కలిసి ఆటను ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా తన సంతోషాన్ని ఎక్స్ వేదికగా ఆయన పంచుకున్నారు.



## హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు
## మూడు షరతులు పెట్టిన
# ఇరాన్
## ససేమిరా అంటున్న అమెరికా

ఢిల్లీ,:అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించుకుని, యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరాన్ ముందుకు వచ్చింది. వ్యూహాత్మకంగా కీలకమైన హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, అయితే అందుకు తమ షరతులను అంగీకరించాలని అమెరికాకు ప్రతిపాదించింది. ఈ మేరకు ఒమన్, పాకిస్థాన్ వంటి మధ్యవర్తుల ద్వారా టెహ్రాన్ తన ప్రణాళికను పంపింది. అయితే, ఇరాన్ పెట్టిన షరతులపై అమెరి కా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి మధ్యవర్తిత్వ దేశాల ద్వారా అమెరికాకు మూడు షరతులతో కూడిన ప్రతిపాదనను పంపారు. వాటిలో ముఖ్యమైనవి: ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నౌకా దిగ్బంధనాన్ని పూర్తిగా ఎత్తివేయాలి, ఇరాన్ అణు కార్యక్రమంపై జరగాల్సినచర్చలను వాయిదావేయాలి.ఈ రెండు ప్రధాన షరతులకు అంగీకరిస్తే హర్మూజ్ జలసంధిని వాణిజ్యానికి తెరిచి, యుద్ధ వాతావరణానికి తెరదించుతామని ఇరాన్ తెలిపింది.


- నేడు మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పదో తరగతి ఫలితాలు
- దాదాపు 5.15 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం వెల్లడి
- ఈ ఏడాది కొత్తగా వాట్సాప్‌లోనూ ఫలితాలు తెలుసుకునే సౌకర్యం
- నిర్ణీత నంబర్‌కు 'హాయ్' అని పంపి రిజల్ట్స్ సులభంగా పొందొచ్చు




## నేడు తెలంగాణ టెన్త్
# ఫలితాలు

హైదరాబాద్,తెలంగాణ దిశ: తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభవార్త. రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు నేడు (బుధవారం) విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు విద్యాశాఖ అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా వెల్లడించనున్నారు. ఫలితాల విడుదలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ ఏడాది మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి.

## ఈసారి వాట్సాప్‌లోనూ రిజల్ట్స్!



## హైదరాబాద్ నుంచి ముంబైకి..
# హైస్పీడ్ రైలు
## 3 గంటల్లోనే ప్రయాణం!

- చెన్నై, బెంగళూరు కారిడార్లపైనా మంత్రి కోమటిరెడ్డి సమీక్ష...

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ప్రయాణించే వారికి శుభవార్త. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న హైదరాబాద్–పుణె – ముంబై హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) పనులు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు వేగవంతం కానున్నాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు.

# మహిళల భద్రతలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

## - మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి
## - మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'మహిళ ఆగ్రహ టార్చ్ మార్చ్'





**సంగారెడ్డి, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ)** :రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకూ పెరుగుతున్నాయని భారతీయ జనతా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులో మంగళవారం మహిళలు ప్రభుత్వ తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ స్థాయిలో "మహిళ ఆగ్రహ టార్చ్ మార్చ్"లో భాగంగా చేతుల్లో జ్యోతి దీపాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గోదావరి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు ఉమారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శిల్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. మహిళల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ అమలు లోపం వల్లే ఇటువంటి ఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అదే విధంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరు గళం విప్పాలని, సమాజం మొత్తం కలిసి స్పందించినప్పుడే మార్పు సాధ్యమవుతుందని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ, మహిళా మోర్చా తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత, పెరుగుతున్న దాడులు, ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి అంశాలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లా అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకురాలు ఉమారాణి మాట్లాడుతూ మహిళల గౌరవం, భద్రత కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని అన్నారు. మహిళలు భయభ్రాంతులకు గురి కాకుండా జీవించే పరిస్థితులు కల్పించాలని కోరారు. ఈ టార్చ్ మార్చ్‌లో స్థానిక మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ రజితారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**ఉప్పల్, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ):** ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ రజితారెడ్డి సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతికి వారు చేస్తున్న కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అలాగే, వారి నాయకత్వంలో ఇంకా ఎన్నో విజయాలు సాధించి, ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మే 1న కుషాయిగూడలో 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్ట



**కుషాయిగూడ, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ)** :హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో, కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్మిస్తున్న 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణం తుది దశకు చేరుకుంది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి, స్వాతి నక్షత్ర సమూహూర్తంలో విగ్రహ ప్రతిష్ట కార్య క్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ హనుమాన్ విగ్రహంతో పాటు మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి, వినాయక విగ్రహాల యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్ట నిర్వహించనున్నారు. 28 మంగళవారం సాయంత్రం దేవత మూర్తుల గ్రామోత్సవం ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. 29వ తేదీన ఉదయం, సాయంత్రం హోమాలు, దేవతామూర్తుల జలాధివాసం, 30వ తేదీ గురువారం ఉదయం, సాయంత్రం హోమాలు, ధాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాలను శ్రీ హంపి వీరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి, శ్రీ యోగానంద సరస్వతి స్వామి (అదిలాబాద్), శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, శ్రీ చిట్టి పెద్ది రామశర్మ గారి ఆధ్వర్యంలో వైదిక బ్రాహ్మణులు యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్టగా నిర్వహించనున్నారు. విగ్రహ విశేషాలు ఆకట్టుకుంటున్నాయి. 54 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ విగ్రహ కిరీటాన్ని రాజస్థాన్ జైపూర్ నుంచి తెప్పించిన జర్మాన్



రత్నంతో అలంకరించారు. స్వామివారి సహజ నేత్రాలను (మనిషి కళ్లలా కనిపించే విధంగా) తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చారు. హృదయ భాగంలో అయోధ్య బాల రాముని దివ్యమంగళ స్వరూపాన్ని ప్రతిష్టించారు. ఆలయ గర్భగుడిలో మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామితో పాటు నవహనుమాన్ మూర్తులను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ముఖద్వారం ఇరువైపులా ఒకవైపు శివపార్వతులు, మరోవైపు లక్ష్మీనారాయణ మూర్తులను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాల్లో హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాణ పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రతిష్ట పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని భక్తులను కోరారు. ఈ విషయాలను మంగళవారం కుషాయిగూడ శివాంజనేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు వెల్లడించారు.



## అయోధ్యనగర్ పీహెచ్‌సీ సబ్ సెంటర్ లో సౌకర్యాలు కల్పించాలి



**కాప్రా, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మంగళవారం వైద్యాధికారి డాక్టర్ విజయారాణి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. సైనిక్ పురిలోని ఆయన నివాసంలో అయోధ్యనగర్ పీహెచ్‌సీ సబ్‌సెంటర్ సిబ్బందితో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. డాక్టర్ విజయారాణి మాట్లాడుతూ సబ్ సెంటర్‌లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. అదే విధంగా సబ్ సెంటర్ గది చాలా చిన్నగా ఉండటం వల్ల రోగులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా టీకాలు వేయించు కునేందుకు వచ్చే చిన్న పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. ఇంకా సమీపంలో ఉన్న పానీయాల దుకాణం కారణంగా రాత్రి వేళల్లో సబ్ సెంటర్ గోడల వద్ద చెత్త, ఖాళీ బాటిళ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో గదిలో నీటి లీకేజీ సమస్య కూడా తీవ్రంగా ఉంటుందని చెప్పారు. పక్కనే భోజనం చేసే వారు ప్లేట్లు గోడలకు విసరడం వల్ల పరిశుభ్రత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు మేడ్చల్ జిల్లాలో పూర్తి ఏర్పాట్లు

## - జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ) : మే 3న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని చెప్పారు. ఈ పరీక్షకు జిల్లాలోని 3,468 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, చివరి నిమిషంలో తొందరపడకుండా ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.




హాల్ టికెట్‌లో ఉన్న నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో కరెంట్, తాగునీటి వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని, పోలీసు శాఖ తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది మెడికల్ కిట్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం వీల్‌చైర్లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని డీడబ్ల్యూఓ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ చంద్రావతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# కుషాయిగూడలో ఘనంగా దేవత మూర్తుల గ్రామోత్సవం ఊరేగింపు






**కుషాయిగూడ, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడలో మే న 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి కుషాయిగూడలో దేవతామూర్తుల గ్రామోత్సవం ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది. కుషాయిగూడ లోని శ్రీ శివాంజనేయ దేవస్థానం ప్రాంగణంలో ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో శ్రీ రామచంద్రస్వామి ఊరేగింపులో పాల్గొన్నారు. కుషాయిగూడ పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. దేదీప్యమానమైన విద్యుత్ దీపాలతో మేళ తాళాలు, భాజా భజంత్రీలు మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు కొనసాగింది. దారి పొడుగునా స్వామివారికి మహిళలు హారతులు ఇచ్చి కొబ్బరి కాయలు కొట్టారు. కుషాయిగూడ శ్రీ హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వాసులు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి స్వాతి నక్షత్ర సమూహూర్తంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా కుషాయిగూడ వీధులన్నీ కాషాయమయమయ్యాయి. రంగురంగుల తోరణాలు, హనుమాన్ జండాలు ప్రధాన వీధుల్లో రెపరెపలాడుతున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో కుషాయిగూడలో పండుగ వాతావరణం నెలకొంది.


# సంక్షేమ పథకాల ప్రచారంలో సమాచార శాఖను తీర్చిదిద్దాలి






**హైదరాబాద్, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే సమాచార పౌర సంబంధాల శాఖ తన ప్రచార శైలిని మరింత ఆధునీకరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం అన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని మంగళవారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టీఎస్ జెయూ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసింది. ఈ సందర్భంగా నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖది కీలక పాత్ర అని నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి, ప్రచార విభాగాలను బలోపేతం చేయడం ద్వారా పథకాల లబ్ధిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చునని ఆయన ఆకాంక్షించారు. అనుభవజ్ఞులైన ముకుంద రెడ్డి నేతృత్వంలో శాఖ కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదే విధంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై కూడా కమిషనర్ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొని కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై డిసి, ఎఆర్ఓ, ఈఆర్ఓలతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సమీక్షించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్లు ఫైజన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా ఇంటింటికి వెళ్లి సర్వే చేసిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలకు ఒక చోట ఎక్కువ ఒక చోట తక్కువ లిస్టులు కాకుండా ఇంచుమించు సమానంగా ఉండేలా కేటాయించాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియ పై తహసీల్దారులు దృష్టి పెట్టి త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా పది ఇరవై శాతానికి తక్కువగా అయిన మ్యాపింగ్ ప్రక్రియ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించినారు. తదుపరి సమావేశం వరకు మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి కనిపించని ఎడల తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, డిప్యూటి కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మనువాదం, మగవాదం, మార్కెట్ తత్వం

ఈ మధ్యన ఒక సీనియర్ నటుడు మహిళల వస్త్రాల గురించి, శరీరాల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. తన మాటలపై స్త్రీ స్వాతంత్ర్యవాదులు దాడి చేసినా చేయొచ్చనీ ఆయన ముందే సెటైరు వేశారు. ఆ తర్వాత తను వాడిన రెండు పదాలకు మాత్రం క్షమాపణ చెబుతున్నాననీ, అయితే తన ఉద్దేశం మొత్తం భావం సరైనవేననీ ఇంకా సమర్థించుకున్నారు. అంతేగాక తనపై విమర్శ చేసిన నటీమణి పేరు తీసి మరిన్ని సవాళ్లు విసిరారు. ఆయన ప్రస్తావించిన ఉదాహరణలతో ముడిపడి వున్న మహిళలు ముఖ్యంగా నటీమణులు గట్టిగానే సమాధానమిస్తున్నారు. ఇవన్నీ సంచలనం కోసం కూడా చేస్తుంటారనే వాదనా వుంది. అయితే సరిగ్గా ఈ సమయంలోనే మరికొన్ని పరిణామాలు కూడా దుమారం రేపడం గమనించవచ్చు. ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 2017లో 13 ఏళ్ల మైనర్ బాలికపై ఘోర అత్యాచారానికి పాల్పడటమే గాక ప్రశ్నించిన ఆమె కుటుంబంపైనా హత్యాకాండకు దిగిన బిజెపి మాజీ ఎంఎల్ఎ కులదీప్ సెంగార్‌పై శిక్షను నిలిపేసి బెయిల్‌పై విడుదల చేశారు. రాజస్థాన్‌లో జాట్ కులస్తులలో ఒక శాఖకు చెందిన వివాహిత మహిళలు మొబైల్ ఫోన్ వినియోగించరాదనీ, చదువుకునే అమ్మాయిలు కూడా చదువులు, పరీక్షలకు మాత్రమే దాన్ని వాడుకోవాలనీ ఒక కులపంచాయితీ హుకుం జారీ చేసింది.

అసభ్యతల పరంపర: ఇవి గత రెండు మూడు రోజుల సంగతులు మాత్రమే. కాస్త వెనక్కు వెళితే కొద్ది రోజుల కిందట బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉద్యోగ నియామకం కోసం వచ్చిన యువతి బురఖా లాగారు. ఈ వయసులో మీరు ఇలాంటి బట్టలు వేసుకోవడం సరైందా అని నటిని ప్రశ్నించిన మరో సీనియర్ పాత్రికేయుడు తర్వాత క్షమాపణలు చెప్పారు. ఓ ప్రముఖ బహు భాషా నాయికకూ రాజకీయ నేతకూ సంబంధించి అసభ్య ఆరోపణ చేసిన ఒక రాష్ట్ర మంత్రిణి బాగా ఆలస్యంగా క్షమాపణ చెప్పి బయటపడ్డారు. ఇంకా కొంచెం వెనక్కు వెళితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మాయి పుట్టాలని ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వాలంటీర్ల కారణంగా కుటుంబాల్లో మహిళలు అదృశ్యం అవుతున్నారని అప్పట్లో ఆరోపించారు. సినిమా హీరోలు, నటులు వేడుకల్లో ఉపయోగించిన అవాకులు చవాకులు సరేసరి. అమరావతి వేశ్యల రాజధానిగా మారిందని అలాంటి లెక్కలనే ఉటంకిస్తూ ఒక పాత్రికేయుడు కల్లోల కారకులయ్యారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషుడు బికినీలు వేసుకోవద్దని ప్రకటించారు. శాసనసభల్లోనే పెద్ద నేతల భార్యల గురించి వెకిలిగా మాట్లాడిన మంత్రులున్నారు. ఇప్పటికీ భార్యలను, కుటుంబ సభ్యులనూ అనవసరంగా చర్చలోకి తెచ్చే ధోరణులు సాగుతూనే వున్నాయి. కీలక పదవుల్లో వున్న మహిళలనూ అగ్రతారలనూ కూడా అవమానకరంగా మాట్లాడిన ఉదంతాలున్నాయి. ఈ వ్యాఖ్యలు చేసిన వారి నేపథ్యాలూ, ముగింపులూ అన్నీ ఒకే తరహాకు చెందినవి కావనేది నిజమే. ఇలాంటి వివాదాలు జరిగినప్పుడల్లా వ్యక్తులు, సంస్థలు వారివారి రాజకీయాలనూ అభిమాన దురభిమానాలను బట్టి స్పందించడం, వ్యాఖ్యానించడం జరిగిపోతుం టుంది. కానీ వీటి వెనక వున్న ఘోరమైన కుసంస్కారం, మహిళా వివక్ష మరుగు పడిపోతుంటాయి. స్త్రీల శరీరాలతో సహా వారి జీవితాల పైన, నైతికతపైన, అసలు వారి పుట్టుకల పైన వారి పిల్లల పుట్టుకల పైనా ఇష్టానుసారం మాట్లాడ్డం, బాధితులైన వారినే నిందితులుగా కారకులుగా చూపించడం వీటిలో ఉమ్మడి లక్షణం.

ప్రభుత్వాధినేతల మౌనం: తాజాగా ఈ నటుడు కూడా తను మాట్లాడిన దాంట్లో కేవలం రెండు పదాలు మాత్రమే పొరబాటనీ మొత్తం భావం మంచిదేననీ ఆయన ఇంకా వాదిస్తున్నారు. నిధి అగర్వాల్ అనే నటి ఒక సినిమా వేడుకకు వెళ్లిన సమయంలో ఒక మూక ఆమె పట్ల అనుచితంగా వ్యవహరించి ఇబ్బంది పెట్టిన కారణంగానే అలా హితబోధ చేశానంటున్నారు (నిధి అగర్వాల్ ఇటీవలనే పవన్ కల్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు'లో నాయికగా నటించారు. ఆమె సినిమాను బాగా ప్రమోట్ చేశారని, ఆమెను చూసి సిగ్గుపడి తనూ ప్రమోషన్‌కు వచ్చానని ఆయన అప్పట్లో చెప్పుకున్నారు. ఇప్పుడు ఆమె పాల్గొన్న వేడుక కూడా గ్లోబల్ స్థాయి కలెక్షన్లు తెచ్చుకున్న ఒక హీరోకు సంబంధించింది.). అయితే 'బాధితులనే నిందితులను చేయడం' అన్న వాక్యంతో ఆమె ఆయనపై స్పందించారు. వస్త్రాలతో నిమిత్తం లేకుండానే అబ్బాయిలతో సహా చిన్నపిల్లలపై అత్యాచారాలు, జంతువులపై హింస ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. ఇక సవాళ్లకు గురైన నటి అనసూయా భరద్వాజ్‌తో సహా పరిశ్రమలో క్రియాశీలంగా వున్న అనేకమంది దీటైన సమాధానాలు ఇచ్చారు. పైగా ఆయన అరకొర క్షమాపణను అర్జంటుగా ఆమోదించవలసిన అవసరమేమిటని తెలుగు నటీనటుల సంఘమైన 'మా'ను ప్రశ్నించారు. గతంలో నిధిని మెచ్చుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్న కూడా వచ్చింది. మహిళా సంఘాలు శివాజీ మాటలను ఖండించడం తప్ప పాలక కూటమి నుంచి ఎవరూ దీనిపై ఎందుకు మాట్లాడటం లేదు? అలాగే ఇప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు తమవారి అసభ్య వ్యాఖ్యల తరుణంలో ఎందుకు మాట్లాడలేదు? మహిళలపై కరుడుగట్టిన ద్వంద్వనీతి, మగవాదం, మనువాదం తప్ప ఇందుకు మరో కారణం లేదు. ఇలాంటి విషయాలపై చర్చ అనవసరమనే వాదన కూడా చాలా తప్పు, అనేక ఖండనలు, నిరసనల తర్వాతనే పరిస్థితి ఇలా వుంది. ఇవీ లేకపోతే మనువాదులు మరెంత దారుణంగా వ్యవహరించేవారో ఊహించడం అసాధ్యం. దొందూ దొందే: మనువాదం, మార్కెట్ వాదం, మగవాదం మహిళలను ఒకేలా చూస్తాయి. కానీ ఒకదాన్ని ఒకదానికి పోటీ నిలిపి మాట్లాడుతూ గందరగోళ పరుస్తుంటాయి. మరీ ఇలా, మరీ అలా అనే మాటలు ప్రయోగిస్తుంటాయి. ఉదాహరణకు వస్త్ర ధారణనే తీసుకుంటే నీతులన్నీ మహిళలకే ఎందుకు చెప్పడం? దేశ ప్రధాన మంత్రి నగసాధువుకు సాష్టాంగపడినప్పుడు, మహిళలను కూడా సమాజం మొకరిల్లజేసినపడు వీరికి సభ్యత గుర్తుకు రాదే? కుంభమేళాలో నగసాధువులు ప్రదర్శనలే చేసినప్పుడు నోరెత్తరే? ఇవన్నీ మాట్లాడేవారే సినిమాలు తీసినప్పుడు వారిని ఎలా చూపిస్తుంటారు? కనుక రెండు చోట్లా బలవుతున్నది మహిళలే. సామాజిక సమస్యగా చూడవలసిన ఈ అంశాన్ని కేవలం రాజకీయ కళ్లద్దాలతో చూడటం కూడా తప్పే. ఈ మధ్య కేరళలో ఎంఎల్ఎ ఒకరు తప్పుగా మాట్లాడితే ఆ ప్రభుత్వం వెంటనే కేసు పెట్టింది తప్ప వదిలేయలేదని గమనించాలి. నాలుగు రకాలుగా మహిళల విషయంలో తప్పుడు మాటలు వస్తుంటాయి. మొదటిది–వారి వస్త్రాల వల్లనే లేక వారు బయటికి రావడం వల్లనే తప్పుగా ప్రవర్తిస్తున్నారని చెప్పడం. ప్రొవోక్ చేసే అంటే రెచ్చగొట్టే బట్టలు వేసుకోవద్దనే మాట ఇందులో సర్వసాధారణం. ఒకరి వస్త్రధారణను బట్టి మరొకరు రెచ్చిపోవడం ఏమిటనే ప్రశ్నకు వీరు జవాబివ్వరు. ఆ మాటకొస్తే నిక్కర్లు వేసుకుని లేదా అంతకంటే తక్కువ పీలికతో యాడ్స్ చేసే కొందరు హీరోల మాటేంటి? రెండవది–స్త్రీలకు ఎవరైనా నీతులు చెప్పే హక్కు వుందని భావించడం.

# జనగణనలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సెల్ఫ్ ఎన్యుమరేషన్





కుషాయిగూడ, ఏప్రిల్ 28, తెలంగాణ దిశ) : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైనిక్ పురిలోని తన నివాసంలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా తన వ్యక్తిగత వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి ఎంతో కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సమగ్ర గణాంకాలు అందించడం ద్వారా ప్రజల అవసరాలను సరిగ్గా గుర్తించి, సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. అలాగే ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు వచ్చి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం ద్వారా దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డీసీ శ్రీహరి, జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





కాప్రా, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ) :కాప్రా తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కాప్రా మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బైరెడ్డి రాజేష్, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, కార్యాలయం అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడింగ్‌లో మెళకువలంటూ..

# 1.36 కోట్లు కొట్టేశారు



హైదరాబాద్: ట్రేడింగ్‌లో మెళకువలు చెబుతామంటూ సైబర్ నేరాల ముఠా ఓ ఐటీ ఉద్యోగిని నుంచి 1.36 కోట్లు దోచుకున్నారు. నగరంలో కమలానగర్‌కు చెందిన ఓ ఐటీ ఉద్యోగిని సెప్టెంబర్ నెలలో ఫేస్‌బుక్‌లో ఒక లింక్‌ను క్లిక్ చేసింది. బీఓబీక్యాప్స్ ఇన్ఫర్మేషన్ లర్నింగ్ గ్రూప్స్(ఎఫ్516) పేరుతో ఉన్న ఒక వాట్సాప్ గ్రూప్‌కు నెంబర్ యాడ్ అయ్యింది. అందులో ఇద్దరు సైబర్ దొంగలు మారు పేర్లతో వేర్వేరుగా మాట్లాడారు. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడం ఎలా? ఏ స్టాక్స్ ఎలాంటి లాభాలొస్తాయనే విషయంలో మెళకువలు చెబుతామంటూ యూజర్ ఐడీ ఇచ్చారు. దీంతో బీవోబీక్యాప్స్ క్యూల్‌బి- ఇన్.కామ్ పేరుతో ఉన్న లింక్‌ను పంపించి అందులో ఖాతాను క్రియేట్ చేసుకొని రూ. 2 లక్షలు పెట్టుబడి పెట్టింది. దీంతో కొన్ని లాభాలు వచ్చాయి, అందులో నుంచి వెయ్యి రూపాయలు విత్ డ్రా చేసుకుంది. దీంతో సదరు ఐటీ ఉద్యోగినికి ఇదంతా నమ్మకమైన వ్యవహారమే అనిపించింది. వారం రోజుల తరువాత 'మీకు ట్రూ అల్టా బయో ఎనర్జీ ఐపీఓ ఓపెన్ అయ్యింది, మీరు వెంటనే ఇన్వెస్ట్ చేయండి, అందులో మేం కూడా కొంత ఫండింగ్ చేస్తాం' అంటూ నమ్మించారు. దీంతో రూ. 53.96 లక్షలు, రూ.68 లక్షలు మరోసారి ఇలా రెండు సార్లు ఇన్వెస్ట్ చేసింది. దీంతో స్క్రీన్‌పై రూ. 2 కోట్ల లాభం కన్పించింది. అందులో నుంచి కొంత డబ్బు విత్ డ్రా చేసుకోవడానికి ఆమె ప్రయత్నించింది. తమకు రూ.31 లక్షల కమిషన్ చెల్లించిన తరువాత డబ్బు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తామని సైబర్‌నేరగాళ్లు సూచించారు. అకౌంట్లో ఉన్న డబ్బులో మినహాయించుకొని తమకు రావాల్సింది ఇవ్వాలంటూ బాధితురాలు కోరగా అందుకు వారు నిరాకరించారు. కాగా అదే సమయంలో జనరల్ అట్లాంటిక్(బీఎఫ్04) అనే స్టాక్ ట్రేడింగ్ గ్రూప్‌లోను బాధితురాలు ఇన్వెస్ట్ చేసింది. రూ. 2 లక్షలు డిపాజిట్ చేయడంతో కొంత లాభం రావడంతో వెంటనే రూ. 34 లక్షలు పెట్టుబడి పెట్టింది. అందులో కొంత డబ్బు విత్ డ్రా చేసుకోగా మరికొంత డబ్బు అందులోనే ఉంది. కాగా రుబికాన్ రిసర్చ్ లిమిటెడ్ ఐపీఓ షేర్స్ ఉన్నాయని వాటిలో పెట్టుబడి పెట్టాలంటూ మరికొంత ఇన్వెస్ట్ చేయిం చారు. ఇక్కడ కూడా తన డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్ని చడంతో సైబర్‌నేరగాళు నిరాకరించారు. ఇలా రెండు ఫ్లాట్ ఫామ్స్‌పై రూ. 1.55 కోట్లు పెట్టుబడి పెట్టడంతో రూ. 19 లక్షలు బాధితురాలు తిరిగి రాబట్టుకోగా రూ. 1.36 కోట్లు సైబర్‌నేరగాళ్లు కాజేశారు. దీనిపై బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత

హైదరాబాద్, : నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి.మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుంది. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, మీరు అదే ఫైల్‌ను మళ్ళీ తెరిచినప్పుడు, సిస్టమ్ ఈ డేటా బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది.క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి. దీని అర్థం మీ ఫైల్‌లు కోడెడ్ రూపంలో నిల్వ చేయడం జరుగుతుంది. వీటిని తెలియని వారు చదవలేరు. యాక్సెస్ చేయలేరు. లాగిన్ ఆధారాలు, యాక్సెస్ అనుమతులు ఉన్న వినియోగదారులు మాత్రమే ఫైల్‌లను తెరవగలరు. అదనంగా, కంపెనీలు బహుళ–పొర భద్రత, ఫైర్‌వాల్‌లు, సాధారణ బ్యాకప్ వ్యవస్థలను ఉపయోగించి డేటా హ్యాకింగ్ లేదా నష్టం నుండి రక్షించినట్లు నిర్ధారించుకుంటాయి. వేగవంతమైన, నమ్మదగిన సేవలను అందించడానికి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో తమ డేటా సెంటర్లను నిర్మించారు. ఉదాహరణకు, గూగుల్ అమెరికా, సింగపూర్, ఐర్లాండ్, భారతదేశం వంటి దేశాలలో డేటా సెంటర్లను కలిగి ఉంది. అదేవిధంగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా వారి స్వంత విస్తారమైన సర్వర్ నెట్‌వర్క్‌లను కలిగి ఉన్నాయి.

# 10 నెలల్లో నాలుగు రెట్లు పెరిగిన రష్యా మద్యం దిగుమతులు



ఈ ఏడాది రష్యా నుంచి భారత్‌కు పెద్ద ఎత్తున మద్యం దిగుమతులు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 10 నెలల్లో భారత్‌కు రష్యా స్పిరిట్స్ ఎగుమతులు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయని రష్యా వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఫెడరల్ సెంటర్ ఫర్ అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ డేటా పేర్కొంది.దీనివల్ల రష్యా ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా మారిందని రష్యా మీడియా అభిప్రాయపడింది. రష్యాకు చెందిన ప్రముఖ ఆర్థిక, వాణిజ్య దినపత్రిక 'వెడొమోస్టి'.. రష్యా వోడ్కా, ఇతర ఆల్కహాలిక్ డ్రింక్స్ ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా అభివృద్ధి చెందుతోంది.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వీయ నమోదు పూర్తి



కాప్రా, ఏప్రిల్ 28, (తెలంగాణ దిశ) :కాప్రా తహసీల్దార్ కార్యాలయంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ సమక్షంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వీయ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో కలిసి నమోదు విధానంపై సమీక్షించారు. ప్రజలు కూడా స్వీయ నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్, కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో లక్షకు మించి పెట్రోల్ పంపులు



దేశీయంగా పెట్రోల్, డీజిల్ వినియోగానికి తగినట్లుగా, వాటి విక్రయ కేంద్రాల సంఖ్య అధికమవుతోంది. గత దశాబ్దకాలంలోనే దేశంలోని పెట్రోల్ పంపుల సంఖ్య రెట్టింపైందని చమురు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది నవంబరు చివరికి 1,00,266 పెట్రోల్ పంపులున్నాయని.. 2015లో ఈ సంఖ్య 50,451 మాత్రమేనని వెల్లడించింది. వాహన కొనుగోళ్లు భారీగా పెరిగినందున, గ్రామీణ ప్రాంతాలతో పాటు జాతీయ రహదారుల వెంబడీ పెట్రోల్ పంపుల విస్తరణ అధికమవుతోంది. అమెరికా, చైనా తరవాత మనదేశమే అధికంగా పెట్రోల్ పంపులను కలిగిన దేశాల్లో అమెరికా (1,96,643), చైనా (1,15,228) తర్వాత మనదేశమే ఉంది. దేశీయంగా ప్రభుత్వరంగ సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) ఆధ్వర్యంలోనే 90% పైగా పెట్రోల్ పంపులున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థల్లో రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్ అనుబంధ సంస్థ నయారా ఎనర్జీ లిమిటెడ్ 6,921, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ – బీపీ సంయుక్తంగా 2,114, షెల్ 346 పెట్రోల్ పంపులను నిర్వహిస్తున్నాయి. 2003–04లో 27 పెట్రోల్ పంపులతో మనదేశంలో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలు ఆరంభమయ్యాయి.

2015లో మొత్తం 50,451 పెట్రోల్ పంపుల్లో ప్రైవేటువి 2,967 (5.9%), కాగా.. ప్రస్తుతం వాటి వాటా 9.3 శాతానికి పెరిగింది. మన దేశంలో అత్యధికంగా 41,664 పెట్రోల్ పంపులను ఐఓసీ, 24,605 కేంద్రాలను బీపీసీఎల్, 24,418 పంపులను హెచ్‌పీసీఎల్ నిర్వహిస్తున్నాయి. మొత్తం పంపుల్లో గ్రామీణ ప్రాంతాల వాటా దశాబ్దం క్రితం 22% కాగా.. ఇప్పుడు 29 శాతానికి పెరిగింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్‌తో పాటు సీఎన్‌జీ, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను కూడా ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

# ఐఫోన్ ఎస్ఈ సహా పలు మోడళ్లకు యాపిల్ గుడ్‌బై...



టెక్ దిగ్గజం యాపిల్ ఈ ఏడాది అనేక రకాల స్మార్ట్‌ఫోన్ మోడళ్లతో పాటు ఐప్యాడ్, మ్యాక్, వాచ్, ఇతర డివైజ్‌లను గుడ్‌బై చెప్తోంది. థర్డ్ పార్టీ రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి చోట్ల ఆయా ఫోన్లు అందుబాటులో ఉంటాయి. కానీ, స్టాక్ పూర్తయిన తర్వాత అవి కూడా మార్కెట్ల నుంచి పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంటుంది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో(ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది. ఇతర పరికరాల్లో ఎయిర్‌పాడ్స్ ప్రో(సెకెండ్ జనరేషన్), విజన్ ప్రో(ఎం2 వెర్షన్) వంటి వాటి విక్రయాలను నిలిపేసింది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో(ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది.

 Volume : 3 Issue No. 274 తెలంగాణ దిశ Wednesday, April, 29, 2026 బుధవారం, ఏప్రిల్,29, 2026

# దలాల్ స్ట్రీట్‌కు యూఎస్ టారిఫ్‌ల దడ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగో రోజూ భారీ నష్టాలను చవి చూశాయి. భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారనే రిపోర్టులు దలాల్ స్ట్రీట్‌ను దారుణంగా పడిపోయేలా చేశాయి. మరోవైపు వెనిజులాపై యూఎస్ ఉగ్రదాడి మరిన్ని భౌగోళిక ఆందోళనలకు దారి తీయొచ్చనే మదుపర్ల అంచనాలు ముంచాయి. దీనికితోడు విదేశీ మదుపర్ల అమ్మకాలు మరింత ఒత్తిడిని పెంచాయి. ఈ పరిణామాల మధ్య ఇటీవల ఎప్పుడూ లేని విధంగా గురువారం భారత మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్క పూటలో మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 84,778 నష్టాల్లో ప్రారంభం కాగా.. ఏ దశలోనూ కోలుకోకపోగా రోజంతా అమ్మకాల ఒత్తిడిని చవి చూసింది. ఇంట్రాడేలో 84,110 కనిష్టానికి పడిపోయింది. తుదకు 780.18 పాయింట్లు లేదా 0.92 శాతం పతనమై 84,180.96కు దిగజారింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 263.9 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టంతో 25,876.85కు పరిమితమయ్యింది. 2025 డిసెంబర్ 8 తర్వాత మార్కెట్లు అత్యధికంగా పడిపోవడం ఇదే తొలిసారి. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ మొత్తంగా 1600 పాయింట్లు, నిఫ్టీ 470 పాయింట్ల చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 1.96 శాతం, స్మాల్ క్యాప్ 1.99 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. లోహ సూచీ అత్యధికంగా 3 శాతం కోల్పోగా.. ఆయిల్ అండ్ గ్యాస్ 2.8 శాతం, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2 శాతం, ఐటీ 1.9 శాతం చొప్పున కుదేలాయ్యాయి. ఒక్క సెషన్‌లోనే మదుపర్ల సంపద రూ.8.1 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోవడంతో. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నేల చూపులు చూశాయి. హిందాల్కో ఇండస్ట్రీస్ 3.78 శాతం, జియో ఫైనాన్సియల్ 3.57 శాతం, ఓఎన్‌జీసీ 3.29 శాతం చొప్పున అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బీఎస్ఈలో 4,367 స్టాక్స్ ట్రేడింగ్ కాగా.. 1,039 సూచీలు రాణించగా.. 3,158 స్టాక్స్ పతనమయ్యాయి. మరో 170 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి.ప్రతికూలాంశాలు..రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై

500 శాతం వరకు అదనపు సుంకాలు విధించడానికి వీలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'శాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025' అనే బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది భారత ఎగుమతిదారులు, ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. వెనిజులా అధ్యక్షుడు మదురోను అమెరికా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను పెంచింది. ఈ వ్యవహారంపై వెనిజులాకు రష్యా, చైనా సహా పలు లాటిన్ అమెరికా దేశాలు మద్దతును ఇవ్వడంతో పరిస్థితులు మరింత తీవ్రతరం కావొచ్చనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో పెరిగా యి.దేశీయంగా దిగ్గజ సూచీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ఈ వారంలో 4 శాతం వరకు నష్టపోయా యి. ఇండెక్స్‌లో వీటి వాటా ఎక్కువ కావడంతో, ఈ షేర్ల పతనం మొత్తం మార్కెట్‌లను ఒత్తిడికి గురి చేశాయి.

# బ్యాంకు నుండి లోన్ తీసుకోవాలంటే శాలరీ మాత్రమే కాదు, ఇవీ ముఖ్యమే!




బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి చాలా మంది వివిధ అవసరాల కోసం బ్యాంకు నుండి లోన్స్ తీసుకుంటారు. పర్సనల్ లోన్,హోమ్ లోన్, గోల్డ్ లోన్ ఇలా పలు రకాల రుణాలను తీసుకుంటారు. రుణదాతలు కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని లోన్స్ జారీచేస్తాయి. బ్యాంకులు రుణాలు జారీ చేసేందుకు కేవలం శాలరీని మాత్రమే కాకుండా కొన్ని ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు రుణాలు జారీచేసేందుకు ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటాయనే విషయాలు తెలుసుకుందాం!

బ్యాంకులు స్థిరమైన ఉద్యోగం ఉండే వారికి సాధారణంగా రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతారు. అయితే ఉద్యోగం, శాలరీ మాత్రవే కాకుండా మరికొన్ని ఇతర అంశాలను రుణదాతలు పరిగణలోకి తీసుకుంటారు.

సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ

బ్యాంకులు లోన్ అప్రూవ్ చేయడంలో సిబిల్ స్కోర్ ఎంతో ప్రభావం చూపుతుంది. సాధారణంగా 750కి పైగా సిబిల్ స్కోర్ ఉంటే బ్యాంకులు సులభంగా లోన్స్ జారీచేస్తాయి. లేట్ పేమెంట్స్ ఒకే సమయంలో ఎక్కువ లోన్స్?కు అప్లై చేయడం వలన రుణదాతలు లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపవు. మీ క్రెడిట్ హిస్టరీలో లోన్స్, క్రెడిట్ కార్డులు, పేమెంట్స్ వంటి ఎన్నో అంశాలు ఉంటాయి.

రుణదాతలు మీరు లోన్స్?కు అప్లై చేసిన సమయంలో డెబ్ట్-టు-ఇన్?కమ్ రేషియోను బ్యాంకులు చెక్ చేస్తాయి. మీ ఆదాయంలో 40 నుండి 50 శాతాన్ని అప్పులు చెల్లిస్తున్నందుకు వినియోగిస్తుంటే, బ్యాంకులు మీకు కొత్తగా అప్పులు ఇచ్చే అవకాశం లేదు. పాత లోన్స్ తీర్చడం వలన కొత్తగా లోన్ పొందే అవకాశం పెరుగుతుంది.

రుణగ్రహీత వయస్సు, రీపేమెంట్ కెపాసిటీ

బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు వంటి రుణదాతలు సాధారణంగా తక్కువ వయస్సు ఉన్నవారికే లోన్స్ ఇచ్చేందుకు ఆసక్తి చూపుతాయి. సాధారణంగా 21 నుండి 60 ఏళ్ల లోపు వారికి లోన్స్ ఇస్తారు. వయస్సు ఆధారంగా రుణగ్రహీత రీపేమెంట్ కెపాసిటీని అంచనా వేస్తారు. పర్సనల్ లోన్ అప్రూవల్ అనేది ఆదాయం, క్రెడిట్ స్కోర్, స్థిరమైన ఉద్యోగం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

లోన్ పొందాలంటే కనీస ఆదాయం ఎంత ఉండాలి? బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుండి సులభంగా లోన్ అప్రూవల్ పొందాలంటే నెలకు రూ.15,000 నుండి రూ.25,000 వేతనం ఉండాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. అయితే రుణగ్రహీత నివసించే ప్రాంతం గ్రామీణ ప్రాంతం / పట్టణ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. దీనితో పాటు స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు స్థిరమైన ఆదాయం ఉండదు కాబట్టి ఇతర ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రుణదాతలు లోన్స్ జారీచేసేందుకు ఆదాయం మాత్రమే కాకుండా, రుణగ్రహీత నివసించే ప్రదేశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారు. రుణాలు పొందాలనుకునే వ్యక్తికి ఉద్యోగం, శాలరీ స్లిప్స్ వంటివి లేకపోతే సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ ఇతర ఆదాయా మార్గాలను పరిగణలోకి తీసుకుంటారు. ఉద్యోగం లేదా శాలరీ స్లిప్స్ లేనివారికి లోన్స్ జారీచేసేందుకు రుణదాతలు సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటాయి.


### తిరిగి పుంజుకుంటున్న రూపాయి..

# ఒక్క రోజే 97 పైసలు జంప్



గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఒత్తిడిని ఎదుర్కొన్న భారత రూపాయి, ఎట్టకేలకు తిరిగి పుంజుకుంది. అమెరికన్ డాలర్ విలువ స్వల్పంగా బలహీనపడటం, దేశీయ మార్కెట్లలోకి పెట్టుబడులు తిరిగి రావడంతో రూపాయి మారకం విలువ ఒక్క రోజే 97 పైసలు బలపడింది. దీనితో ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89.27 వద్ద కొనసాగుతోంది. ఈ రికవరీ ఎగుమతిదారులు, దిగుమతి దారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. అమెరికా ఆర్థిక విధానాల్లో మార్పులు. గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా మారడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత కొద్ది నెలలుగా రూపాయి విలువ చారిత్రాత్మక కనిష్ట స్థాయిలకు పడిపోయి ఆందోళన కలిగించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ డిసెంబర్ నెలలోనే రూపాయి విలువ తొలిసారిగా రూ. 91 మార్కును దాటి 91.14 వద్ద ఆల్‌టైమ్‌లో రికార్డును తాకింది. అమెరికా విధించిన 50 శాతం దిగుమతి సుంకాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విదేశీ పెట్టుబడిదారుల ఉపసం హరణ రూపాయిని పాతాళానికి నెట్టాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమయానుకూలంగా జోక్యం చేసుకుని డాలర్లను విక్రయించడం, తాజాగా డాలర్ ఇండెక్స్ తగ్గడంతో రూపాయి మళ్ళీ 90 మార్కు దిగువకు చేరి బలమైన స్థితిలోకి రావడం విశేషం.

# ఏడాదికి ఒకేసారి.. టోల్ ఛార్జీ రూ.15 మాత్రమే



జాతీయ రహదారులపై ప్రయణించే ప్రైవేట్ వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం వార్షిక పాస్‌లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. చాలా తక్కువ ధరకే ఎక్కువ సార్లు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం కల్పిస్తోంది.వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్‌లకు భారీ స్పందన లభించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా వెల్లడించారు. వాహనదారులు పెద్ద సంఖ్యలో వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లను ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. టోల్ గేట్ల వద్ద అధిక ఛార్జీలను తగ్గించుకునేందుకు వార్షిక ఫాస్ట్ ట్యాగ్‌లు ఎంతగానే ఉపయోగపడతాయన్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలలోనే కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాసులను కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఈ నాలుగు నెలల కాలంలోనే 40 లక్షల వార్షిక ఫాస్టా ట్యాగ్ పాస్‌లు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కర తెలిపారు. 2026 నాటికల్లా దేశ వ్యాప్తంగా ఆటో మేటిక్ టోల్ కలెక్షన్ పద్ధతి అమలు కానున్నట్లు తెలిపారు. టోల్ ఛార్జీ కేవలం రూ. 15 పడుతోందని, చాలా తక్కువ ధరకే ప్రైవేట్ వాహనదారులు టోల్ గేట్లను దాటేందుకు అవకాశం లభిస్తుందన్నారు. వార్షిక టోల్ పాస్ కింద ఒకేసారి రూ. 3000 చెల్లిస్తే సరిపోతుంది. ఏడాది మొత్తం ఉపయోగించుకోవచ్చు.

# 2026లో 12 కోట్ల మంది ప్రయాణిస్తారు

త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్న నవీ ముంబయి విమానాశ్రయం సహా తమ ఎనిమిది విమానాశ్రయాల్లో వచ్చే ఏడాది 12 కోట్ల మంది ప్రయాణిస్తారని అదానీ ఎయిర్‌పోర్ట్స్ అంచనా వేస్తోంది. నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ డిసెంబరు 25న ప్రారంభం కానున్న నేపథ్యంలో అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్(ఏఏహెచ్ఎల్) డైరెక్టర్ జీత్ అదానీ పీటీఐతో మాట్లాడారు. విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లను పరిశీలించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. దేశీయ మార్కెట్‌పైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు వివరించారు. 'గతేడాది 8-9 కోట్ల మంది ప్రయాణికులు ఏడు విమానాశ్రయాల నుంచి తమ గమ్యస్థానాలకు చేర్చాయి. ఈ ఏడాది 10 కోట్లకు చేరొచ్చు. వచ్చే ఏడాది నవీ ముంబయి విమానాశ్రయం వల్ల ఈ సంఖ్య 12 కోట్లకు చేరుతుంద'ని చెప్పుకొచ్చాయి. ప్రస్తుతం ఏఏహెచ్ఎల్ చేతిలో ముంబయి, అహ్మదాబాద్, తిరువనంతపురం, జైపుర్, లఖ్‌నవూ, గువాహటి, మంగళూరు విమానాశ్రయాలున్నాయి. ఈ ఏడాది అక్టోబరులో ప్రదాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఈ నెల 25న వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించనుంది.

# ఇన్‌స్టాగ్రామ్ వాడేవారికి అలర్ట్..అమలులోకి కొత్త రూల్!

***ఇన్‌స్టాగ్రామ్ వాడే వాళ్లకు బిగ్ అలర్ట్.***

తాజాగా కొత్త రూల్స్ తీసుకువచ్చింది ఇన్‌స్టాగ్రామ్. హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.

అనవసర హ్యాష్ ట్యాగ్స్ వాడకుండా ఆ కంటెంట్ కు సంబంధించిన వాటిని మాత్రమే వాడాలని పేర్కొంది. 2011లో హ్యాష్ ట్యాగ్స్ ప్రవేశపెట్టింది ఇన్‌స్టాగ్రామ్. అప్పటి నుంచి ఎడాపెడా హ్యాష్ ట్యాగ్స్ వాడేస్తున్నారు కంటెంట్ క్రియేటర్లు. ఒక పోస్టుకు 30 హ్యాష్ ట్యాగ్స్ కూడా జోడించే అవకాశం కల్పించింది. అయితే ఇప్పుడు దానిపై పరిమితి విధిస్తూ కేవలం 5 మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది ఇన్‌స్టాగ్రామ్.

హ్యాష్ టాగ్ ల వినియోగంపై కొత్తగా పరిమితి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై రీల్స్, లేదా పోస్టు పెట్టేటప్పుడు పరిమితికి మించి హ్యాష్ ట్యాగ్స్ వినియోగించకూడదని సూచనలు చేసింది ఇన్‌స్టాగ్రామ్. పోస్ట్ లేదా రీల్ అప్లోడ్ చేసినప్పుడు గరిష్టంగా కేవలం 5 హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వినియోగించేలా రూల్స్ పెట్టింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడించింది. జనరల్ హ్యాష్ ట్యాగ్స్ కాకుండా టార్గెటెడ్ హ్యాష్ ట్యాగ్స్ మాత్రమే వాడితే మంచి ప్రయోజనం ఉంటుందని కూడా వెల్లడించింది.




# సిక్స్ సెవన్ ఇయర్ గురించి తెలుసా..?

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మీమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్కిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు.ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు.ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మీమ్స్ లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్క్రిల్లా అనే సంగీత కళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మీమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి.మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట.అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ!జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది.స్క్రిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హుక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటి నుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# ఎరుపు రంగు ముల్లంగిని మీరు ఎప్పుడైనా తిన్నారా..?

## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

మనకు లభించే అన్ని రకాల కూరగాయల్లోనూ వివిధ వెరైటీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ముల్లంగిలోనూ పలు రకాలు ఉంటాయి. మనకు ఎక్కువగా తెలుపు, ఎరుపు రంగులో ఉండే ముల్లంగి లభిస్తుంది. సాధారణంగా చాలా మంది తెలుపు రంగు ముల్లంగినే తింటారు. కానీ ఎరుపు రంగు ముల్లంగి వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఈ ముల్లంగిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఎరుపు రంగు ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఎరుపు రంగులో ఉంటాయి. కనుక ఈ ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. కనుకనే అవి ఆ రంగులో మనకు దర్శనమిస్తాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. విటమిన్ సి వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఫలితంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే విటమిన్ సి సహాయంతో శరీరం కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి శాతం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి వల్ల దీన్ని తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి.


జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మెటబాలిజం మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఎరుపు రంగు ముల్లంగి కిడ్నీలు, లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయా అవయవాలు డిటాక్స్ అవుతాయి. వాటిల్లో ఉండే టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. దీంతో లివర్, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా, సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, మూత్ర సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఎరుపు రంగు ముల్లంగిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా ఎరుపు రంగు ముల్లంగిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని నేరుగా లేదా ఉడకబెట్టి ఎలా తిన్నా సరే లాభాలు కలుగుతాయి.

# ఆదుకునే అత్యవసర నిధి!




డబ్బు అవసరం.. ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియదు. వచ్చిన జీతం.. తిండి, ఇంటి కిరాయి, పిల్లల ఖర్చులకే సరిపోతుంది. ముఖ్యంగా మధ్య తరగతి జీవితాలన్నీ.. ఈఎంఐల చుట్టే తిరుగుతున్నాయి. ఇలాంటి సందర్భంలో అనుకోని సంఘటన ఎదురైతే 'అప్పు' తప్ప మరే దారీ కనిపించదు. ఆ అప్పు పుట్టాలన్నా.. నానా తిప్పలు పడాల్సిందే! అందుకే.. ప్రతి కుటుంబం తమ ఆదాయం నుంచే అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్)ను ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే.. అనుకోని సమస్య ఎదురైనా, ధైర్యంగా బయటపడొచ్చు.లక్ష్యం పెట్టుకోవాలి : అత్యవసర నిధి కోసం ఎంత డబ్బు కావాలో ముందే లక్ష్యంగా పెట్టుకోవాలి. అలాగే ఎన్ని నెలల్లో దాన్ని సమకూర్చుకోవాలో కూడా ముందే నిర్ణయించుకోవాలి.బ్యాంకు అకౌంట్ : ఈ అత్యవసర నిధి కోసమే ప్రత్యేకంగా ఒక బ్యాంకు అకౌంట్ తెరవాలి. ఆ అకౌంట్‌ను పేమెంట్ యాప్స్‌తో లింక్ చేయకూడదు. ఎందుకంటే.. ఆ అకౌంట్‌ను తరచూ చెక్ చేస్తుంటే, డబ్బులు విత్ డ్రా చేయాలనిపించే అవకాశం ఉంటుంది.ఆటోమేటిక్ ట్రాన్స్‌ఫర్స్ : సాలరీ అకౌంట్ నుంచి అత్యవసర నిధికి చెందిన అకౌంట్లోకి నెలనెలా ఆటోమేటిక్‌గా డబ్బు వెళ్లేలా ఏర్పాటుచేసుకోవాలి. అప్పుడు ప్రతినెలా గుర్తు పెట్టుకుని.. అకౌంట్లో డబ్బు వేయాల్సిన పని ఉండదుతెలివైన వాడకం: అనుకున్నంత అత్యవసర నిధి జమయ్యాక.. ప్రతి చిన్న విషయానికీ దానిని ఖర్చు చేయకూడదు. వైద్యపరమైన సమస్య లు, ఉద్యోగసమస్యలు ఉన్నప్పుడు మాత్రమేఉపయోగించాలి. అంతేతప్ప.నెలనెలా వచ్చే ఖర్చుకోసం వీటినిఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదు.



ఈ పండ్లు మీకు బయట ఎక్కడ కనిపించినా సరే విడిచి పెట్టకుండా

# తెచ్చుకుని తినండి..

పండ్లంటే చాలా వరకు తియ్యగానే ఉంటాయి. అవి తియ్యగా ఉంటాయి కాబట్టే వాటిని తినేందుకు ఎంతో మంది ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు అంత తియ్యగా లేకున్నప్పటికీ పోషకాలను మాత్రం అధికంగా అందిస్తాయి. అలాంటి పండ్లలో బేరి పండ్లు కూడా ఒకటి. వీటినే ఆంగ్లంలో పియర్ పండ్లు అని కూడా పిలుస్తారు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బేరి పండ్లు లేత ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటాయి. లోపల తెల్లని గుజ్జు ఉంటుంది. ఇది అంత తియ్యగా ఉండదు. కానీ బోలెడు లాభాలను మాత్రం అందిస్తుంది. ఈ పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు..:** పియర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ పియర్ పండును తింటే సుమారుగా 6 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు పియర్ పండ్లను తరచూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**కొలెస్ట్రాల్ సమస్యకు..:** పియర్ పండ్లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. పియర్ పండ్లు కాస్త తియ్యగానే ఉంటాయి. అయినప్పటికీ ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. అందవల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

**చర్మ సంరక్షణకు..:** పియర్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీని వల్ల చర్మానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. చర్మం తన సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి తేమగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. పియర్ పండ్లను కొందరు తొక్క తీసి తింటారు. కానీఈ పండ్లను తొక్కతోసహా తినాల్సి ఉంటుంది. పియర్ పండ్ల తొక్కలోనూ అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ పండ్లను తొక్కతో తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా పియర్ పండ్లను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# క్షేమంగా వెళ్లిరండి..!

**వానాకాలం ప్రయాణాలు.. కొందరికి ఉత్సాహాన్ని అందిస్తాయి. మరికొందరిని అనారోగ్యాల బారిన పడేస్తాయి. మరీ ముఖ్యంగా.. గర్భిణులను మరింత ఇబ్బంది పెడుతాయి. ఈ సమయంలో వాళ్లు అత్యంత జాగ్రత్తగా మెలగాలని గైనకాలజిస్టులు సూచిస్తున్నారు. ప్రయాణాలు సాఫీగా సాగాలంటే.. కింది జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు.**



డాక్టర్ సలహా మేరకు: గర్భిణులు ప్రయాణాలు చేసేముందు గైనకాలజిస్టును కలవడం తప్పనిసరి. మొదటి, చివరి త్రైమాసికంలో ప్రయాణాలను విరమించుకోవడమే ఉత్తమం. గర్భధారణ సమస్యలు ఉన్నప్పుడు ప్రయాణాలు రద్దు చేసుకోవాలి. గర్భిణులు ఎక్కడికి వెళ్లినా మెడికల్ రిపోర్టులు, అత్యవసర ఫోన్ నంబర్లను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలి.

సరైన రవాణా: వానాకాలంలో రైళ్లు, బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందికరం. విమానంలో ప్రయాణించేటప్పుడు ఎయిర్‌లైన్స్ నిబంధనలను తప్పకుండా తెలుసుకోవాలి. గర్భం దాల్చిన 36 వారాల తరువాత విమానంలో ప్రయాణించకపోవడమే మంచిది. సొంత వాహనాల్లో వెళ్లడమే సురక్షితం.

ముందే తెలుసుకోండి: ప్రయాణాలకు సిద్ధమయ్యే ముందే.. వాతావరణ పరిస్థితులను తెలుసుకోండి. వెదర్ యాప్స్, వెబ్‌సైట్లను పరిశీలించండి. భారీ వర్ష సూచనలు ఉన్నప్పుడు ప్రయాణం వాయిదా వేసుకోవడమే మంచిది.

సౌకర్యంగా ఉండండి: వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల.. ప్రయాణాల్లో సౌకర్యవంతంగా ఉంటుంది. వాటర్‌ప్రూఫ్ జాకెట్లు, గొడుగు కూడా వెంట ఉంచుకోవాలి. తడిగా ఉన్న చోట జారి కిందపడిపోకుండా.. యాంటి స్లిప్ చెప్పులు వాడండి. శుభ్రత పాటించాల్సిందే: వానాకాలంలో ఎక్కువగా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు, జీర్ణ సంబంధ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే, పరిశుభ్రత తప్పకుండాపాటించాలి. చేతులుశుభ్రం చేసుకోవడానికి శానిటైజర్లు, టవల్స్, టిష్యూలు, టాయిలెట్ సీట్ డిస్ ఇన్‌ఫెక్టెంట్ స్ప్రే వెంట ఉంచుకోండి. పబ్లిక్ టాయిలెట్లకు వీలైనంత దూరంగా ఉండండి.


సమతుల ఆహారం: వానాకాలంలో బయటి ఆహారం తినకపోవడం మంచిది. ముందుగానే కోసిపెట్టుకున్న పండ్లు, సలాడ్లు, మూతలేకుండా ఉంచిన ఆహారం తినడం మంచిది కాదు. నూనె, మసాలాలు, ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం తింటే.. లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఛాతీలో మంట, అజీర్ణం వంటివి ఇబ్బంది పెడతాయి. పరిశుభ్రమైన వాతావరణంలో చేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోండి.

# అందం కోసం.. అవి వాడొద్దు

ఆడవాళ్లు అందానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. అందునా.. ముఖ వర్చస్సుకు మెరుగులు దిద్దుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఇందుకోసం నానా రకాల సౌందర్య ఉత్పత్తులను ఆశ్రయిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్లకు క్యూ కడితే.. మరికొందరు ఇంటి చిట్కాలతోనే సరిపెట్టుకుంటారు. అయితే, కొన్ని సందర్భాల్లో తెలిసీతెలియకుండానే చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. ఏది పడితే అది ఇష్టారాజ్యంగా వాడేస్తుంటారు. అలా అందాన్ని చేతులారా పాడు చేసుకుంటారు. అలా కావొద్దంటే.. కొన్నిటిని పక్కన పెట్టేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

వ్యాక్స్‌తో జాగ్రత్త!: ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది 'వ్యాక్స్'ను ఆశ్రయిస్తారు. అయితే, సరైనదాన్ని ఎంచుకోవడంలో పొరపాటు పడుతుంటారు. మహిళల చర్మతత్వాన్ని బట్టి 'వ్యాక్స్'ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సున్నిత చర్మం ఉండేవారు.. కఠినమైన వ్యాక్స్‌ను వాడటం వల్ల ముఖ వర్ఛస్సు దెబ్బతింటుంది. ముఖంపై దద్దుర్లు రావడం, ఎర్రగా మారడం, ముడతలు పడటం లాంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ వేసుకునే ముందు.. ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవాలని చెబుతున్నారు.

నిమ్మ.. అలా వద్దు!: ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలోనూ 'నిమ్మ పండు' ముందుంటుంది. అయితే, చాలామంది దీనిని నేరుగా ముఖంపైనే అప్లయి చేస్తుంటారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం.



నిమ్మకాయలో ఉండే అధిక ఆమ్లత్వం.. చర్మానికి హాని కలిగిస్తుంది. ముఖం ఎర్రబడటం, చికాకు, దురద లాంటి సమస్యలు తలెత్తుతాయి. అందులోనూ సున్నితమైన చర్మం, మొటిమలు ఎక్కువగా ఉన్నవాళ్లు.. నిమ్మకాయను నేరుగా వాడటం ఏమాత్రం మంచిది కాదు. దానికి బదులుగా తేనె, చక్కెర, నీటితో కలిపి నిమ్మకాయను చాలా తక్కువ మొత్తంలో వాడాలి. నిమ్మకు బదులుగా బంగాళాదుంప, టమాటా వంటివి ఎంచుకుంటే మరీ మంచిది. అది బాడీ కోసమే..: చర్మానికి తేమను అందించే 'బాడీ లోషన్'ను.. చాలా మంది ముఖానికి వాడుతుంటారు. దీనివల్ల ముఖం జిడ్డుగా మారుతుంది.

# అమెరికాకు 62 వేల కోట్ల నష్టం

## ఒడిదుడుకుల్లో ఆర్థికం



న్యూయార్క్ : ఏ ముహూర్తంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాడో తెలియదు గాని.. ఆ దేశానికి ఏది కూడా కలిసి రావడం లేదు. ఆంక్షలు.. సుంకాలు.. ప్రపంచ దేశాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడు ట్రంప్. ఒక రకంగా ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో చూపిస్తున్నాడు. వాస్తవానికి ట్రంప్ విధిస్తున్న సుంకాలవల్ల ప్రపంచ దేశాల కంటే అమెరికాకే నష్టం ఎక్కువగా జరుగుతోంది. ఈ విషయాన్ని ట్రంప్ గుర్తించడం లేదు. ఏమాత్రం లెక్కలోకి తీసుకోవడం లేదు.ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతోంది. అమెరికాలోని విపక్ష పార్టీల నేతలు కూడా ట్రంప్ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అమెరికాలో కీలక బిల్లుల విషయంలో విపక్ష పార్టీ నిరసన వ్యక్తం చేసింది. బిల్లుల విషయంలో అధికార పార్టీ తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించింది. దీంతో అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం షట్ డౌన్ అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గడిచిన 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. దీనివల్ల అమెరికాలో ఏకంగా 62,000 కోట్ల సంపద ఆవిరి అయిపోయింది.పరిస్థితి ఇలాగే కొనసాగితే 11 బిలియన్ డాలర్ల సంపద ఆవిరి అయిపోతుందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ పేర్కొంది. ఈ షట్ డౌన్ చాప కింద నీరు లాగా విస్తరిస్తోందని ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనంగా మారిపోవడం వల్లే ఇదంతా జరుగుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇది ఊహించిన దానికంటే అతిపెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో 1981 నుంచి షట్ డౌన్ అనేది కొనసాగుతూ వస్తోంది. అమెరికా ప్రభుత్వం ఇప్పటివరకు 10 సార్లు మూతపడింది. అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత 2018 –19 కాలంలో దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. అమెరికా దేశ చరిత్రలోనే అతిపెద్ద సుదీర్ఘమైన మూసివేత అని అక్కడి నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చట్టసభ సభ్యుల మధ్య ఏమాత్రం రాజ కుదరడం లేదు. ఈ ప్రకారం తీసుకుంటే గత రికార్డును ఈసారి చోటు చేసుకున్న షట్ డౌన్ బద్దలు కొడుతున్న అనే అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. ఇప్పటికే అమెరికా జాబ్ మార్కెట్ చాలా బలహీనంగా ఉంది. షట్ డౌన్ ప్రభావం జాబ్ మార్కెట్ మీద తీవ్రతగా అనిపిస్తోంది. ఆర్థిక విధానాలు ఏమాత్రం బాగోలేదు. పైగా రాజకీయంగా కూడా ట్రంప్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కంపెనీలు పెట్టుబడి పెట్టే విషయంలో ఆలోచిస్తున్నాయి. మిగతా కంపెనీలు కృత్రిమ మేధ, ఆటోమేషన్ మీద ఆధారపడుతున్నాయి. ఇవన్నీ కూడా ఉద్యోగులకు నరకం చూపిస్తున్నాయి.

# ల్యాబ్ టెక్నిషియన్ల పోస్టులలో నకిలీలు?



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు చేపట్టిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ముఖ్యంగా ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు వెయిటేజీ మార్కులు పొంది, అర్హులైన అభ్యర్థుల అవకాశాలను దెబ్బతీశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలను కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది సెప్టెంబర్ 11న 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 100 మార్కులలో 80 మార్కులు రాత పరీక్షకు.. మిగిలిన 20 మార్కులు ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారికి వెయిటేజీగా కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రతి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే వారికి 2 పాయింట్ల చొప్పున గరిష్టంగా 20 పాయింట్లు ఇస్తారు. అభ్యర్థి గతంలో ఖచ్చితంగా 'ల్యాబ్ టెక్నీషియన్' హోదాలోనే ప్రభుత్వ ఆస్పత్రులు లేదా విభాగాల్లో పనిచేసి ఉండాలి. వేరే ఇతర హోదాల్లో పనిచేసిన వారికి ఈ వెయిటేజీ వర్తించదు. ఈ నెల 20 నుండి 22 వరకు జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియలో అసలు అక్రమాలు బయటపడ్డాయి. ఏడు జోన్ల పరిధిలో (చార్మినార్, జోగులాంబ, యాదాద్రి, రాజన్న, భద్రాద్రి, బాసర, కాళేశ్వరం) అభ్యర్థుల జాబితాను పరిశీలించిన బాధితులు(గ్ర్యాంతికి గురయ్యారు. ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లు, ఆర్టీపీసీఆర్ సైంటిస్టులు, టీ-హబ్ మేనేజర్లు, ల్యాబ్ అటెండెంట్లు సైతం ల్యాబ్ టెక్నీషియన్లుగా తప్పుడు సర్వీస్ సర్టిఫికెట్లు సృష్టించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నోటిఫికేషన్‌లో సూచించిన ఫార్మాట్‌లో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే. అయితే.. క్షేత్రస్థాయి లో వాస్తవాలను పరిశీలించకుండానే కొందరు అధికారులు ఈ ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోవిడ్ సమయంలో తాత్కాలికంగా పనిచేసిన వారు కూడా నిబంధనలకు విరుద్ధంగా సర్వీస్ మార్కులు పొందినట్లు అభ్యర్థులు ఆధారాలతో సహా నియామక బోర్డుకు ఫిర్యాదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని, వెంటనే జాబితాను ప్రక్షాళన చేసి అర్హులకు మాత్రమే నియామక పత్రాలు అందజేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పలాస చేరుకున్న అభ్యుదయం సైకిల్ యాత్ర

పలాస : గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత, ప్రజలను చైతన్య పరిచేందుకు 25 మంది పోలీసు సిబ్బంది ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల పరిధిలో 1200 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపడు తున్నారు. అభ్యుదయం పేరిట చేపడుతున్న ఈ సైకిల్ యాత్ర శ్రీకాకుళం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లాలోని పలాసలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఇందిరా చౌక్ నుంచి రైల్వే గ్రౌండ్ వరకు సాగిన ర్యాలీకి ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. అభ్యుదయం యాత్రకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో.. భవిష్యత్తు ముద్దు బ్రో పేరిట పోలీసు శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. అందులో భాగంగా సైకిల్ యాత్రను చేపట్టామన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల అలవాట్లు,వారి ప్రవర్తన పట్లదృష్టి సారించాలన్నారు. ఒకవేళ వారు మత్తు పదార్థాల బారినపడితే వారు కోలుకునేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. అదే విధంగా మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి సమాచారా న్ని 1972 నెంబరుకు అందించాలన్నారు. తద్వారా వారికి మత్తు నుంచి విముక్తి కల్పించే వీలు కలుగుతుందన్నారు. తమ సంకల్పంలో ప్రజలంతా భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాకారం చేయాలని పిలుపు నిచ్చారు. పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు సాగుతున్న అభ్యుద యం యాత్ర ఈ నెల 29న ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# భీమిలీలో వారుసుడికి లైన్ క్లియర్





**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** గంటా శ్రీనివాసరావు. టీడీపీలోనూ, ప్రజారాజ్యం లోనూ, కాంగ్రెస్‌లోనూ..ఎక్కడున్నా కీలక పదవుల్లో కొనసాగారు. రెండు దశాబ్ధాలకుపైగా రాజకీయాల్లో ఉన్న ఆయన ఓటమి ఎరుగని నేతగా పేరు సంపాదించారు. అయితే 2024 ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీ చేసి గెలిచిన గంటా మళ్లీ మంత్రి కావాలనుకున్నారు. కానీ ఆ ఆశ నెరవేరడం లేదు. గంటాకు మంత్రి పదవి దక్కక పోవడానికి చాలా రీజన్స్ ఉన్నాయని చర్చ జరుగుతోంది.సామాజిక వర్గ సమీకరణాల్లో భాగంగా గంటాకు అమాత్య యోగం దక్కలేదని కొందరు చెబుతున్నా, అసలు అధిష్టానమే ఆయన్ను పక్కన పెట్టిందన్న టాక్ ఉంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అంటీముట్టనట్లుగా వ్యవహరించారని ..చంద్రబాబు అరెస్ట్‌పై గంటా రియాక్ట్ కాలేదని ఆయనపై పార్టీ అధిష్టానం అసంతృప్తిగా ఉందట.టీడీపీని వీడి వైసీపీలో చేరేందుకు గంటా శ్రీనివాసరావు ప్రయత్నాలు చేశారని అప్పట్లో ప్రచారం బాగా జరిగింది. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ అధిష్టానం గంటాను పక్కన పెట్టేసిందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా ఉన్న మంత్రి లోకేశ్ కూడా గంటాను దగ్గరకు రానివ్వడం లేదట. 2014 హయాంలో చంద్రబాబు కాకుండా లోకేశ్ నాయకత్వాన్ని అప్పట్లో గంటా మనస్ఫూర్తిగా స్వాగతించలేకపోగా, ఎడమొహం పెడమొహంగా ఉండేవారట. ఈ పరిస్థితలన్నింటినీ గమనించిన లోకేశ్ ఇప్పుడు గంటాకు మంత్రి పదవి ఇవ్వలేదనే టాక్ నడుస్తోంది.గతంలో రెండుసార్లు మంత్రి, ఓ సారి ఎంపీగా..విశాఖలో బుగ్గకారులో రయ్ రయ్‌మంటూ తన హవాను నడిపించిన గంటా, ఇప్పుడు కేవలం ఎమ్మెల్యేగా పరిమితం కాలేకపోతున్నారట. పోనీ తర్వాత ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణ జరిగితే ఛాన్స్ వస్తుందా అంటే అదీ డౌటేనని తెలిసిపోయిందట.తన సహచరులైన అయ్యన పాత్రుడు స్పీకర్‌గా, ఒకప్పుడు తాను ఎమ్మెల్యే సీటు ఇప్పించిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత హోంమంత్రిగా, గాజువాక ఎమ్మెల్యేగా ఉన్న పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బుగ్గ కార్లలో తిరుగుతుంటే..తాను మాత్రం ఎమ్మెల్యేగా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. దీంతో గంటా తన పొలిటికల్ బ్రెయిన్‌కు మళ్లీ ఇప్పుడు పని చెప్పారట. అందుకే ఇక రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టి, తన కుమారుడు రవితేజను పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకురావాలని తహతహలాడుతున్నారని గంటా క్లోజ్ సర్కిల్స్ టాక్.నిజానికి తన కుమారుడు రవి తేజను సిల్వర్ స్క్రీన్‌పై చూడాలని గంటా కోరిక. హీరోగా సినీ రంగంలో నిలబెట్టాలని గంటా ప్రయత్నాలు చేశారు. జయదేవ్ పేరిట గతంలో రవితేజ హీరోగా సినిమా తీశారు. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ ప్రముఖులతో తనకున్న సన్నిహిత సంబంధాలు కలిసి వస్తాయని భావించారట. అయితే ఆ జయదేవ్ మూవీ మొదటి షోతోనే ముగిసిపోవడంతో, ఇక పొలిటికల్ ఫీల్డే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారట. అప్పటి నుంచి గంటాకు తోడుగా అడపాదడపా మాత్రమే రాజకీయాల్లో రవితేజ కనిపించేవారు.ఇప్పుడు సీన్ మారింది. గంటా కంటే ఎక్కువగా ఆయన కుమారుడు రవితేజనే భీమిలిలో ఎక్కువగా కనిపిస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచినా, తల్లికి వందనం నిధులు మంజూరు చేసినా, అన్నదాత సుఖీభవ, ఫ్రీ గ్యాస్, ఉచిత బస్ వంటి పథకాల్ని ప్రారంభించినా సరే రవితేజ యాక్టీవ్‌గా భీమిలి నియోజకవర్గంలో తిరుగుతున్నారు. అలాగే నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలపై రవితేజనే అధికారులతో మాట్లాడుతున్నారు. ఇటీవల ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవితేజ దగ్గరుండి ప్రచారం చేశారు.అలాగే భీమిలి టీడీపీ, జనసేన క్యాడర్‌లో తన పట్టు పెంచుకునేందుకు, అందరికీ అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తున్నారు రవితేజ. ఇదంతా చూస్తున్నవారికి గంటా స్కెచ్ ఏంటో అర్థమైపోయిందట. వచ్చే ఎన్నికల నాటికి తాను ఎంపీగానో మరో పదవికి వెళ్లిపోయి, తన కుమారుడుని లోకేశ్ టీమ్‌లో చేర్పించి మంత్రిని చేయాలనే ఎత్తుగడలో భాగంగానే..భీమిలిలో రవితేజను యాక్టీవ్ చేశారని అంటున్నారు. ఇటు గంటా కుమారుడిగా, అటు మంత్రి నారాయణ అల్లుడిగా కూడా రవితేజకు రాజకీయ బలగం కలిసి రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి రవితేజను అసెంబ్లీకి పంపి తర్వాత మంత్రిని చేయడం పక్కా అని గంటా అనుచరులు కూడా లెక్కలు వేసుకుంటున్నారట. మరి గంటా శ్రీనివాసరావు స్కెచ్ వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి మరి.

# సర్పంచ్ లకు శిక్షణ



**జయశంకర్,తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పుష్ప కన్వెన్షన్ లో భూపాలపల్లి నియోజకవర్గ నూతన సర్పంచుల మరియు ఉప సర్పం చుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా స్థానిక భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావుతో పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచు లకూ మరియు ఉపసర్పం చులకు గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబా టులో ఉంటూ ,ప్రజలకు సేవలందిస్తూ , కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వారికి అందేవిధంగా పనిచేయాలని,ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేయాలని అలాగే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపే విధంగా పాలకవర్గం ప్రజలతో మమేకమై పనిచేయాలని శిబిరంలో పాల్గొన్నసర్పంచులకు,ఉప సర్పంచులకూ వారి సూచనల ను అందించిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గారు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పిసిసి సభ్యులు చల్లూరు మధు,సీనియర్ నాయకులు రామ్ నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య ,వివిధ మండలాల అధ్యక్షులు నూతనసర్పంచులు,ఉపసర్పంచులు మరియు పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు

## 37 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు..

# సంక్షేమ పథకాలు కట్..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పేదలకు అందించే పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా ఉన్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది..ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులు నిరుపే దలకు అందాల్సిన పింఛన్లు, ఇండ్లు, చివరకు ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా పొందుతున్నట్టు అధికారిక లెక్కల్లో తేలింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ధి పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చా యనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న పథకాల్లో ఏఏ పథకంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.. వారిలో ఎంతమంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఎంత మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారనే వివరాలను ఉన్నతాధికా రులు ఇప్పటికే సేకరించారు. ఆ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొ న్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు(47), ఎస్‌జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది. దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్? వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికా రుల నివేదిక ప్రకారం..ఈ ఒక్క పథకంలోనేఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యో గులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు. గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకు న్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్‌స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను "తక్షణమే నిలిపివేయాలి" అని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హుల ని తేల్చిచెప్పారు.

# ఇండియాలో కొత్తగా 3 విమానయాన సంస్థలు



న్యూఢిల్లీ,: ఇండిగో సంస్థ చేసిన నిర్వాకం వల్ల దేశంలో ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో ప్రయాణికులు గంటల తరబడి పడికాపులు కాయాల్సి వచ్చింది. దీంతో భారత్ పరువు పోయింది. ఫలితంగా భారత ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రతిపక్షాల అయితే కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాయి. ఒకానొక దశలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందిఇండిగో సంస్థ ఇచ్చిన షాక్ నుంచి కేంద్ర ప్రభుత్వం త్వరగానే మేల్కొంది. నేపథ్యంలో దేశంలో మరో రెండు విమాన సంస్థలకు పౌర విమానయాన శాఖ అనుమతులు ఇచ్చింది.

ఆల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్ ప్రెస్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది. పౌర విమానయాన శాఖ నుంచి ఈ సంస్థలకు నిరభ్యంతర పత్రాలు కూడా మంజూరయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో సంస్థ శంక్ ఎయిర్ అనే సంస్థకు కూడా ఇప్పటికే కేంద్రం నిరంతర పత్రం ఇచ్చింది. వచ్చేయడాల నుంచి ఆ సంస్థ కార్యకలాపాలు మొదలు పెట్టనుంది.ఇటీవల దేశీయ ఇండిగో సంస్థలో సంక్షోభం ఏర్పడింది. దీంతో దేశవ్యాప్తంగా కొద్ది రోజులపాటు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో అనేకమంది ప్రయాణికులు విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్లో సుదీర్ఘంగా ప్రసంగించారు. విమానయాన రంగంలో ఏ సంస్థ పూర్తి స్థాయిలో ఆధిపత్యం కొనసాగించడానికి తాను ఆస్కారం ఇవ్వడం లేదని.. ఇంకా చాలా సంస్థలను ఈ రంగంలోకి ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాదు కొత్త సంస్థలు కార్యకలాపాలు సాగించడానికి ఇదే అనుకూలమైన సందర్భం అని ఆయన పేర్కొన్నారు. ఇక మన దేశంలోని విమానయాన రంగంలో ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు 90% వాటా కలిగి ఉన్నాయి. ఇందులో ఇండిగో కే 65% వాటా ఉండడం విశేషం.


కేంద్రం తీసుకొచ్చిన నిబంధనల నేపథ్యంలో ఇండిగో సంస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వీసులను అప్పటికప్పుడు రద్దు చేసింది. కొన్ని సర్వీస్లను దారి మళ్లించింది. దీంతో దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలలో ప్రయాణికులు నరకం చూశారు. సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు విమానాశ్రయాలకే పరిమితం కావలసి వచ్చింది. ఈ పరిణామం నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయం పట్ల ప్రయాణికులనుంచి సానుకూల స్పందన వ్యక్తం అవుతుంది. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకొని ఉంటే బాగుండేదని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# తమ్మినేనికి చెక్...



**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కట్టు దాటు తోంది. నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటు న్నాయి. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు విషయంలో నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రకంపనలు రేపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తాజాగా సీనియర్ నేత ధర్మాన కృష్ణ దాస్ చేసిన ప్రకటన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టినట్టు ఉంది. సీనియర్ నేతగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్.. ఆ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే వచ్చే ఎన్నికల్లో తమ్మినేని పోటీ విషయంలో ఆయన చేసిన ప్రకటన మాత్రం పొలిటికల్ వర్గాల్లో హీట్ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారామును తప్పించి మరొకరిని పోటీ చేయిస్తామన్న ధర్మాన కృష్ణ దాస్ ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ విభిన్న ప్రకటనలు చేస్తున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తున్నారు.కొద్దిరోజుల కిందట దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసింది హై కమాండ్. వ్యక్తిగత కుటుంబ వివాదాలతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ కుట్ర ఉంది అన్నది దువ్వాడ చేస్తున్న ఆరోపణ. కింజరాపు కుటుంబంతో కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. తన ఓటమి వెనుక ధర్మాన కుటుంబ హస్తం ఉందని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ధర్మాన బ్రదర్స్ పై పెద్ద యుద్ధమే ప్రకటించారు దువ్వాడ. దానికి కాళింగ సామాజిక వర్గం ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మొదలుపెట్టారు. ఆ సామాజిక వర్గం ద్వారానే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు.అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండేవారు. ఆయనను తప్పించి యువకుడైన చింతాడ రవికుమార్ కు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి తమ్మినేని సీతారాం కూడా మనస్థాపంతో ఉంటూ వస్తున్నారు. ఆయన సైతం కాళింగ సామాజిక వర్గానికి చెందిన నేత. ఇటువంటి పరిస్థితుల్లో టెక్కలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశానికి జిల్లా అధ్యక్షుడి హోదాలో హాజరయ్యారు కృష్ణదాస్. ఈ క్రమంలో వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడుకు ధీటుగా సరైన అభ్యర్థిని రంగంలోకి దించుతామని చెప్పుకొచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తమ్మినేని పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనకు పెద్దల సభకు కానీ ఎమ్మెల్సీ పదవి గానీ ఇస్తామని కృష్ణ దాస్ చెప్పడం దువ్వాడ శ్రీనివాస్ ఆయుధంగా మలుచుకున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తరుపైకి తెస్తూ.. కింజరాపు, ధర్మాన బ్రదర్స్ ను కేడి బ్రదర్స్ తో పోల్చారు. వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నేరుగా హెచ్చరించలేదు. కానీ ధర్మాన బ్రదర్స్ కు హెచ్చరించడం ద్వారా హై కమాండ్ కు పరోక్ష సంకేతాలు పంపగలిగారు.

# తల వంచక శ్రమించు!



జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులేనా? విజయానికి ఇవే కొలమానాలా? గొప్పగొప్ప వాళ్లంతా పెద్దపెద్ద చదువులు చదివినవా రేనా? పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లేనా? ఆత్మహత్యలే శరణ్యమా? ...కానేకాదు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. చదువంటే విజ్ఞానం. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పే జ్ఞాననేత్రం. అయితే, నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం మానవీయతకు విరుద్ధం. 'పిల్లల ఆలోచనలను బంధించకండి, అవి వికసించాలి' అంటారు టాగూర్. కానీ మనం పిల్లల వికాసాన్ని అడ్డుకుంటున్నాం. మానసిక ఒత్తిడిని పెంచుతున్నాం. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాలను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.

తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదిమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణలో ఒక్కరోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల వార్తలు మనం చూస్తూనే వున్నాం. రోటీ దెబ్బ, రోకటి దెబ్బ అన్నట్లుగా మారింది విద్యార్థుల పరిస్థితి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాల ప్రతిబింబం.

సుప్రీంకోర్టు సైతం 'ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం' అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్థైర్యాన్నివ్వడం ముఖ్యం.

'గుండెల్లో మంట వుంది/ అది నిన్ను దహించేది కాదు/ నీ గమ్యాన్ని వెలిగించేది కావాలి' అంటారో కవి.

చిన్నా... మార్కులు, ర్యాంకుల కోసమే నువ్వు పుట్టలేదు. ఫెయిలైతే మళ్లీ చదువు... మళ్లీ చదువు. అసలు చదువే ఇష్టం లేకపోతే... నీకు అభిరుచి వున్న మరో రంగంలో నీ సత్తా చాటు. ఎవరో ఏదో అంటారనో, అనుకుంటారనో నిన్ను నీవు శిక్షించుకోకు. జీవితమంటేనే పోరాటం. పోరాడు... విజయం సాధించు. అంతేగాని ఓటమి నిన్ను పలకరించిందని నిరాశ చెందకు. "ఫెయిల్' అంటే– నేర్చుకోవడంలో మొదటి ప్రయత్నం' అంటారు అబ్దుల్ కలాం. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. మందబుద్ధి గల విద్యార్థిగా ముద్రపడిన ఐన్‌స్టీన్ గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగాడు. చదువులో రాణించలేకపోయిన కమల్‌హాసన్... నటనలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రపంచ గుర్తింపు పొందాడు. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ధీరూబారు అంబానీ 16 ఏళ్ల వయసులోనే క్లర్క్‌గా జీవితం ప్రారంభించాడు. వీరే కాదు, స్టీవ్‌జాబ్స్, బిల్‌గేట్స్, అబ్రహాం లింకన్, వాల్ట్ డిస్నీ వంటి ఏ ఒక్కరి జీవితమూ ఉన్నత చదువులతో ప్రారంభం కాలేదు. వీరంతా తమకు నచ్చిన, అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలించితే... భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ




కార్వాన్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. కోఠిలోని డీఎంఈ కార్యాలయం ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆందోళన చేపట్టారు. ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యాలయం ముందు బయట నుంచి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనం 26వేలు, పండగ, జాతీయ, ఆర్జిత సెలవులు, బోనస్ లాంటి చట్టాల అమలు చేయాలన్నారు. శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరెటీ విధులు నిర్వహించేందుకు మూడు సంవత్సరాల కాలపరిమితికి టెండర్లను పిలిచినట్టు తెలిపారు. జి.ఓ.నెం. 60 ప్రకారం.. జీతాలు చెల్లించాలని టెండర్ షెడ్యూల్లో ఉన్నప్పటికీ, గత నాలుగు సంవత్సరాల కాలంలో ఆ జి.ఓ. ప్రకారం.. కార్మికులకు 13,600లు రావాల్సి ఉండగా, కేవలం 11,000వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల వలస కార్మికులకు కనీస వేతనం 26,000వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**హిమాయత్ నగర్,తెలంగాణ దిశ :** చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ఏకలవ్య ఎరుకల సంఘం కోరింది. ఈ మేరకు మంగళ వారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో హైదరాబాద్‌మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకే ఏకలవ్య ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు.

గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లుగా ట్రైకార్ చైర్మన్ పదవీని లంబాడీల సామాజిక వర్గానికి పరిమితం చేశారని, ఈసారి ఎరుకల సామాజిక వర్గానికి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో చదువుకుంటున్న ఎరుకల విద్యార్థులు నివసించడానికి ఒక హాస్టల్ నిర్మించాలని, విదేశాలలో చదువుకోవడానికి ఇచ్చే అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ఎరుకల యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ కెంసారం ఎల్లయ్య, సీనియర్ నాయకులు శ్రీరాం శివ కుమార్, రమేష్, సత్యనారాయణ, శేఖర్, సుధాకర్, కృష్ణ, రవి మహిళా నాయకులు శ్యామల పాల్గొన్నారు.

# క్యాబ్‌లా కిసాన్ డ్రోన్ బుకింగ్!

- అందుబాటులోకి ప్రత్యేక యాప్
- వ్యవసాయ కార్యకలాపాలకు ఛార్జీలు వసూలు
- ఆర్ఎస్‌కె సిబ్బందికి టార్గెట్లు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 పాలసీ నిర్దేశంలో..

**అమరావతి,తెలంగాణ దిశ :**ఎక్కడికైనా వెళ్లాలంటే ఓలా, ఉబర్, ర్యాపిడో ఇత్యాది కంపెనీల యాప్‌లలో క్యాబ్, ఆటో, బైక్, ఇతర వాహనాలను బుక్ చేసుకోవడం తెలిసిందే. ప్రయాణ లొకేషన్లు, సమయం, దూరం, అందుకు చేసే ఛార్జి, చెల్లింపులు అన్నీ ఆన్‌లైన్‌లో సాగుతాయి. ఈ తరహాలోనే డిజిటల్ ప్లాట్‌ఫాంపై రైతులకు డ్రోన్ సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి అమల్లో పెట్టింది. కిసాన్ డ్రోన్ యాప్, లేదంటే ఫార్మర్ యాప్ అని పిలుస్తున్నారు. ఎపి డ్రోన్స్ కార్పొరేషన్ (ఎపిడిసి) సంధానకర్తగా ఈ యాప్ నడుస్తుంది. డ్రోన్ సేవలు అందించే ప్రైవేటు కంపెనీలు ఈ యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకుంటాయి. ఎపిడిసి ఈ కంపెనీల అర్హతలు నిర్ణయించి యాప్‌లో చేరుస్తుంది. సదరు కంపెనీలు తాము అందించే సర్వీసుల వివరాలను, యూజర్ ఛార్జీలను యాప్‌లో వెల్లడిస్తాయి. ఫలాన సేవకు, ఫలాన విస్తీర్ణానికి, ఫలాన సమయానికి, ఇంత ఛార్జి అని పేర్కొంటాయి. ఎరువులు, క్రిమిసంహారక మందుల పిచికారీ, విత్తనాలు నాటడం, పంట పర్యవేక్షణ, పొలాల మ్యాపింగ్, పంట ఆరోగ్య అంచనా తదితర వ్యవసాయ కార్యకలాపాల సమాచారం కంపెనీల వారీగా యాప్‌లో నిక్షిప్తమవుతాయి. డ్రోన్ సర్వీసులు అవసరమైన రైతులు తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని తమకు నచ్చిన కంపెనీ నుంచి తమకు అవసరమైన సర్వీసుల కోసం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. రైతులు కోరిన సేవ అందించేందుకు సమ్మతిస్తే కంపెనీలు ఏ రోజు ఎన్ని గంటలకు డ్రోన్ పొలం వద్దకు చేరుకుంటుందో యాప్‌లో తెలియజేస్తాయి. ఆ ప్రకారం రైతుకు డ్రోన్ సర్వీసులు అందించి యూజర్ ఛార్జీలు వసూలు చేస్తాయి.

సంధాన కర్త ఎపిడిసి: ఆంధ్రప్రదేశ్ డ్రోన్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 2018లోనే నెలకొల్పారు. కార్పొరేషన్‌లో వివిధ ప్రభుత్వ విభాగాలు షేర్ హోల్డర్స్, స్టేక్ హోల్డర్స్‌గా ఉన్నాయి. మోడీ ప్రభుత్వం 'వికసిత భారత్ 2047'కు కొనసాగింపుగాటిడిపి కూటమి ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ప్రణాళికను రూపొందించింది. సదరు విజన్ లక్ష్యంగా వచ్చే ఐదేళ్లకు డ్రోన్ పాలసీని ప్రకటించింది. డ్రోన్ సేవలను విస్తారంగా వివిధ తరగతుల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎపిడిసి ప్రణాళికలు వేస్తోంది. తొలి దశలో రైతులను ఎంచుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు డ్రోన్ల సరఫరాతోపాటు సేవలనూ అందించేందుకు సంధాన కర్తగా వ్యవహరిస్తోంది. సబ్సిడీపై డ్రోన్లు పొందిన రైతు గ్రూపులతోపాటు డ్రోన్ సేవలందించే ప్రైవేట్ కంపెనీలను సైతం యూజర్ ఛార్జీలపై రైతులకు డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు యాప్‌ను తీసుకొచ్చింది.

పక్కా బిజినెస్ ఫార్ములా: ప్రైవేట్ కంపెనీలకు కస్టమర్లను గుర్తించి వారి వ్యాపారాభివృద్ధికి వ్యవసాయశాఖతో ప్రభుత్వం



పనిచేయిస్తోంది. కమిషనర్, ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని అదే పనిగా వీడియో, ఆడియో కాన్ఫరెన్స్‌లలో ఉబరైజేషన్ (ఆన్‌లైన్‌లో డ్రోన్ సేవలు)కు సిద్ధం చేస్తున్నాయి. మానవ శ్రమ కొరత సమస్య పరిష్కారం, కచ్చితత్వం, జవాబుదారీతనం, సాంకేతిక పరిజ్ఞానం, త్వరితగతిన పని.. పేరిట రైతులను ఆకర్షించమం టున్నారు. ప్రతి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కె) సిబ్బంది తమ పరిధిలోని రైతులందరితో వారి మొబైల్ ఫోన్లలో డ్రోన్ సేవల యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించాలని నిర్దేశించారు. రోజుకు ఇంతమంది రైతులతో యాప్ ఇన్‌స్టాల్ చేయాలంటూ రోజువారీగా టార్గెట్లు విధించినట్లు సమాచారం. రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలంటే తప్పనిసరిగా స్మార్ట్ ఫోన్ ఉండాలి. యాప్ ఇన్‌స్టాలేషన్, బ్రౌజింగ్‌నకు నెట్ డేటా కావాలి. సెల్ కంపెనీల ద్వారా డేటా రీఛార్జి చేయించుకోవాలి. అందుకు రైతులు తమ జేబులో నుంచి కొంత అనివార్యంగా పెట్టుకోవాలి.

# కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :**శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ ప్రక్రియ మొదలైంది. నిపుణుల నియామకాలు, మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యింది. విశాఖలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లో అత్యాధునిక పరికరాలతో ప్రత్యేకంగా ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఉద్దాన ప్రాంత వాసుల నుంచి వ్యాధుల రాకకు కారణాలపై రక్త నమూనాలను సేకరిస్తున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించేలా మూత్ర నమూనాల పరీక్షలో 'బయో మార్కర్స్' విధానాన్ని ఈ సారి కొత్తగా అమలు చేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ద్వారా స్థానికుల నుంచి సమాధానాలు రాబడుతున్నారు. ఇప్పటివరకు ఉద్దాన ప్రాంతంలో తీసుకున్న చర్యలగురించి పరిశోధన బృందంసభ్యులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు నివేదించారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్నందున వాటి మూలాలు కనుగొనేందుకు గతేడాది నవంబరులో ఇండియన్ కౌన్సెల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్–డిపార్టుమెంట్ అఫ్ హెల్త్ రీసెర్చ్ విభాగం) మూడేళ్ల కాలపరిమితితో ప్రత్యేకంగా రూ. 6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ మేరకు ఐసిఎంఆర్ సానుకూలంగా స్పందించింది. సీనియర్ నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ తాతపూడి రవిరాజు మెంటార్‌గా అంధ్ర వైద్య కళాశాల నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రసాద్ ప్రిన్సిపల్ ఇన్విస్టిగేట ర్‌గా పరిశోధన ప్రారంభమైంది. శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేకంగా ఏర్పడిన బృందం ఉద్దాన ప్రాంత స్థానికులను కలుసుకుం టోంది. ఇప్పటివరకు సుమారు 1,500 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలను సేకరించింది. వీటిని పలాసలోని కిడ్నీ రీసెర్చ్ కేంద్రం లో తొలుత భద్రపరిచి, ఆ తర్వాత తగిన జాగ్రత్తలతో కేజీహెచ్ లో ఉన్న ల్యాబ్ కు తరలిస్తున్నారు. ఐసీఎంఆర్ ఆమోదం తెలిపిన మేరకు విశాఖ కేజీహెచ్ లో సెంట్రిఫ్యూజ్ లు, డీప్ ఫ్రీజర్లు, శాంపిల్ స్టోరేజీ సిస్టమ్స్, అనలిటకల్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఫీల్డ్ శాంపిలింగ్ కిట్లు ఈ ల్యాబ్ లు ఉన్నాయి. సుమారు రూ. 80 లక్షలతో కొనుగోలుచేసిన అత్యాధునిక పరికరాలు/ యంత్రాలను బయో సేఫ్టీ ప్రమాణాలకు ల్యాబ్ లో ఏర్పాటయ్యాయి. బయో మార్కర్స్ టెస్టింగ్ ద్వారా కిడ్నీ బాధితులను ప్రాథమిక దశలోనే అతి త్వరగా గుర్తించేందుకు వీలుందని మెంటార్ డాక్టర్ రవిరాజ్, ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ డాక్టర్ జి. ప్రసాద్ వెల్లడించారు. మూత్ర నమూనాలను 'బయో మార్కర్ విధానంలో పరీక్షించడంవల్ల రానున్న మూడు, నాలుగు సంవత్సరాల్లో కిడ్నీ వ్యాధుల బారినపడేందుకు అవకాశం ఉన్నట్లయితే సూక్ష్మ స్థాయిలో తెలిసిపోతుందని వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మూకుమ్మడిగా ఇటువంటి పరీక్షలు చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు.

మూత్ర నమూనాల సేకరణలో బాధితుల కుటుంబ నేపథ్యం, ఇతర అంశాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈ ఈ పరీక్షల ద్వారా రానున్నమూడు, నాలుగేళ్లలో కిడ్నీ సమస్య వచ్చే అవకాశం ఉందా? లేదా? వస్తే ఏస్థాయిలో వచ్చేందుకు అవకాశాలున్నాయి? అన్న వాటిపై స్పష్టత వస్తుందని వైద్యులు వెల్లడించారు. ఈ ఫలితాల ఆధారంగా రోగులు తగిన జాగ్రత్తలతో వ్యవహరించేందుకు, వైద్యాన్ని అందించేందుకు సులువవుతుందని తెలిపారు. దీనివల్ల వ్యాధి ముదరకుండా... కిడ్నీలు చెడిపోకుండా ఉండేందుకు వీలుంది.

## బాసర టూ భద్రాచలం అభివృద్ధి : మంత్రి సీతక్క

**మంగపేట,తెలంగాణ దిశ :** ఆదిలాబాల్ జిల్లా బాసర నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వరకు గోదావరి సర్క్యూట్ గా ప్రభుత్వం అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని మల్లూరు, మంగపేట గ్రామాల్లో ప్రజాదర్బార్ కార్యక్ర మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు లేని మంగపేట మండలాన్ని 6 జోన్లుగా విభజించి ప్రజాద ర్బార్లు నిర్వహించి ఆయా పంచాయతీల్లో సమస్యలను పరిష్కరించనున్న ట్ల తెలిపారు. 20 సంవత్సరాలుగా మంగపేట మండలంలో ప్రజాప్రతి నిధులు లేనందున స్వయంగా తానే సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో ఎక్కడా మండలంలోని మంగపేట, మల్లూరు పంచాయతీల్లో వాటి అనుబందం గా ఉన్న కొన్ని పంచాయతీల్లోని సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాగమే గ్రామాల్లోకి వచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. మంగపేట మండల కేంద్రంలో సంత కోసం ఫారెస్టు స్థలాన్ని కేటాయిస్తూ కలెక్టర్ ను ఆదేశించారు. నర్సాపురం బోరు నుంచి గోదావరి వరకు రైతుల కోసం రూ. 2 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంఖుస్థాంపన చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు. గోదావరి పుష్కరాలు ఉన్నందున ఏటూరు నాగారం నుంచి భద్రాచలం వరకు పుష్కరఘాట్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. మంగపేట డబుల్ లేన్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. మంగపేట నుండి కాటాపూర్ వరకు రోడ్డు మల్లూరు హేమాచలం అభివృద్ధికి 70 కోట్లతో పర్మినెంట్ అభివృద్ధి పనులు చేసేందుకు గుర్తించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. వారం రోజుల్లో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవా లను తాత్కాలిక పద్దతుల్లో నిర్వహించి బ్రహ్మోత్సవాల అనంతరం పర్మినెంట్ పనులు ప్రారంబించనున్నట్లు తెలిపారు. బాసర టూ భద్రాచలం సర్క్యూట్ లో బాగంగా గోదావరి పరివాహక ప్రాంతాల మండలాలైన గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి సీతక్క తెలిపారు. భద్రాచలంలో5 వందల కోట్లు, బాసరలో పెద్ద ఎత్తున అభివృద్ధికి నిధులు మంజూరు, కాళేశ్వరం, మేడారం, హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి నిధులు కేటాయి ంచినట్టు తెలిపారు. ప్రజల సహకారంతో ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. నియోజకవర్గంలోని 10 మండలాల్లో ఇందిరమ్మ, మొదటి విడతలో 5 వేల ఇండ్లు ఇచ్చానని, రెండో విడతల్లో అర్హులైన అందరికీ ఇళ్లు, పింఛన్లు, ఇవ్వడానికి కృషి చేయనున్నట్టు తెలిపారు.

## హైదరాబాద్‌లో విచిత్రం..

# దశదిన కర్మ కోసం కాకి కొనుగోలు

- పురానాపూల్ శ్మశానవాటికలో విచిత్ర ఘటన
- పిండం ముట్టడానికి రాని కాకులు
- గంటల తరబడి నిరీక్షించిన కుటుంబ సభ్యులు
- చివరికి కాకిని కొనుగోలు చేసి ఆచారం పూర్తి




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లోని పురానాపూల్ శ్మశానవాటికలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. దశదిన కర్మ సందర్భంగా పెట్టిన పిండాన్ని ముట్టడానికి కాకులు రాకపోవడంతో, ఓ కుటుంబం ఏకంగా ఒక కాకిని కొనుగోలు చేసి తమ ఆచారాన్ని పూర్తి చేసుకోవాల్సి వచ్చింది. తీవ్రమైన ఎండల ప్రభావం సంప్రదాయ కార్యక్రమాలపై కూడా ఎలా పడుతోందో ఈ ఘటన అద్దం పడుతోంది. ఇటీవల ఓ కుటుంబం పురానాపూల్ శ్మశానవాటికలో పెద్ద కర్మ కార్యక్రమం నిర్వహించింది.

ఆచారం ప్రకారం పిండ ప్రదానం చేసి కాకుల కోసం గంటల తరబడి ఎదురుచూశారు. అయితే, తీవ్రమైన ఎండల కారణంగా ఆ ప్రాంతంలో ఒక్క కాకి కూడా కనిపించలేదు. సమయం గడుస్తున్నా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చివరికి, వారు ఓ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమీపంలోని ముర్గి చౌక్‌కు వెళ్లి, అక్కడ ఓ కాకిని కొనుగోలు చేసి తీసుకువచ్చారు. ఆ కాకితో పిండం ముట్టించి కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈ ఘటన వేసవి తాపం కేవలం మనుషులనే కాకుండా పక్షులు, ఇతర జీవజాలాన్ని కూడా ఎంతలా ఇబ్బంది పెడుతోందో తెలియజేస్తోంది. హిందూ సంప్రదాయంలో పితృకార్యాల సమయంలో కాకికి పిండం పెట్టడం చాలా ముఖ్యమైంది. కాకిని పితృదేవతల రూపంగా భావిస్తారు. కాకి పిండాన్ని స్వీకరిస్తే, పితృదేవతల ఆత్మ శాంతించినట్లు, వారు సంతృప్తిగా ఉన్నట్లు నమ్ముతారు. అయితే, పిండాన్ని బలవంతంగా కాకితో ముట్టించడం శాస్త్రసమ్మతం కాదని, అది సహజంగా జరగాల్సిన ప్రక్రియ అని పండితులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిండాన్ని ఆవుకు తినిపించడం లేదా నదిలో కలపడం వంటి ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని వారు సూచిస్తున్నారు.

# సినిమా


## ఇప్పటికీ రూ.3వేల ఫోన్ వాడుతున్న ఎల్‌బీ శ్రీరామ్..





తెలుగు సినీ ప్రముఖుడు, హాస్యనటుడు ఎల్‌బీ శ్రీరామ్ తన డిజిటల్ అలవాట్లు, జీవితం పట్ల తన దృక్పథం గురించి వివరించారు. తాను రూ.30 వేల ఫోన్‌ను కొనుగోలు చేసే స్థోమత ఉన్నప్పటికీ, కేవలం రూ.3 వేల విలువైన సాధారణ ఫోన్‌ను మాత్రమే వాడతానని ఆయన వెల్లడించారు. అధిక మొబైల్ ఫోన్ వాడకం వల్ల తనలో భయం నెలకొందని, ఇది సృజనాత్మకతకు ఆటంకం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక దశలో ల్యాండ్‌లైన్ ఫోన్‌ను వాడాలని కూడా ప్రయత్నించినట్లు శ్రీరామ్ తెలిపారు. సోషల్ మీడియా, ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో తన స్నేహితులు పెట్టే కామెంట్లు, వాటికి స్పందించాలనే కోరిక, లైక్‌లు కొట్టడం వంటివి తీయతియ్యగా ఉన్నా, ఇవి తన సృజనాత్మకతను ఆపివేస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "నాకూ అందరిలాగే 24గంటలే ఉన్నాయి, 25 గంటలు లేవు. ఆ జబ్బులో పడిపోతే క్రియేషన్ చేయలేను" అని ఆయనస్పష్టం చేశారు. అందువల్ల, తాను పని కోసం టాబ్లెట్‌ను వాడతానని, షార్ట్ ఫిలిమ్స్, ఫేస్‌బుక్ వంటి అవసరాలను దాని ద్వారా తీర్చుకుంటానని చెప్పారు. జేబులో ఫోన్ పెట్టుకు తిరిగితే మాటిమాటికి వాడేస్తామని, ఎక్కడో ఒకచోట పెడితే పరిమితంగా వాడతామని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్ పరికరాలను అధికంగా వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, ఈ వయసులో కొత్తగా అనారోగ్యాలు తెచ్చుకోవడం అవసరం లేదని శ్రీరామ్ సూచించారు. అనారోగ్యం వస్తే ఆసుపత్రి పాలైతే ఆస్తులు కరిగించుకోవడానికి తన వద్ద సంపద లేదని, తన జాగ్రత్తలో తానుంటానని అన్నారు. తెలియని రోగాలు ఎన్నో పొంచి ఉన్నాయని, ఎప్పుడు ఏది కాపుకాసి ఉందో తెలియదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. థర్డ్ స్టేజ్‌లో వచ్చే వ్యాధుల గురించి, ఆరు నెలలకొకసారి చెకప్‌లు చేయించుకోవాలనే సూచనల గురించి మాట్లాడుతూ, చాలాసార్లు మిషన్లు నార్మల్ అనే రిపోర్ట్‌లు ఇస్తాయని, కానీ సడన్‌గా ఏదో కొంపముంచుతుందని అన్నారు. మృత్యువు లక్ష మార్గాల్లో వెంటాడుతుందని, 99,999 జాగ్రత్తలు తీసుకున్నా ఆ లక్షవది ఎక్కడో తెలియకుండా ఉంటుందని శ్రీరామ్ తాత్వికంగా మాట్లాడారు. ఈ చర్చ ఇలా తెల్లవార్లు మాట్లాడుకున్నా ఎక్కడికో వెళుతుందని ఆయన పేర్కొన్నారు.


## చేతి నిండా ప్రాజెక్టులతో రాశీ ఖన్నా ఫుల్ బిజీ!



తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి రాశీ ఖన్నా, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. దక్షిణాదిలో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే, హిందీలోనూ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకుడు అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, రాశీ ఖన్నా కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ సెట్లోని సరదా క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. సహనటి విద్యా బాలన్ తనకు ప్రేమగా ఓ బాక్స్ డోనట్స్ బహుమతిగా ఇచ్చారని, ఆ ఫొటోలను షేర్ చేశారు. "ఈ డోనట్స్ అందించిన స్వీటెస్ట్ విద్యా బాలన్ మ్యామ్‌కు థ్యాంక్స్" అంటూ తన పోస్టులో రాశీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా నటించిన 'లుక్కే' అనే వెబ్ సిరీస్ మే 8న అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. 8 ఎపిసోడ్ల ఈ మ్యూజికల్ యాక్షన్ డ్రామా సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. వీటితో పాటు షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి 'ఫర్జీ' సీజన్ 2లో, విక్రాంత్ మాస్సేతో 'తలాఖో మే ఏక్', ఆర్. మాధవన్‌తో 'బ్రిడ్జ్' వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా రాశీ చేతిలో ఉన్నాయి.

### విజయ్ దేవరకొండ-శౌర్యువ్ చిత్రం ప్రారంభం..

## ముహూర్తం షాట్ కు నాని క్లాప్



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. 'హాయ్ నాన్న' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న శౌర్యువ్‌తో ఆయన ఈ చిత్రాన్ని చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి న్యాచురల్ స్టార్ నాని ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, నాని కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇద్దరు ప్రముఖ హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హాయ్ నాన్న'కు అద్భుతమైన సంగీతం అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ చిత్రానికి కూడా స్వరాలు సమకూర్చనున్నారు. ప్రస్తుతం సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. విజయ్ దేవరకొండ తన ప్రస్తుత కమిట్‌మెంట్లు పూర్తి చేసిన వెంటనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొంటారని తెలుస్తోంది. నటీనటులు, ఇతర సాంకేతిక సిబ్బంది వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇంతకుముందే, దీనిపై విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ చేశారు.





## సబ్‌స్క్రిప్షన్ వార్తలపై అనన్య నాగళ్ల క్లారిటీ ఇదే!



ఇటీవల యాంకర్, నటి విష్ణుప్రియ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో సబ్‌స్క్రిప్షన్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా, ఆమెపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారి కోసం ఆమె స్పెషల్‌గా వీడియోలు, ఫొటోలు పెడుతూ, డబ్బు సంపాదిస్తుందని, తద్వారా కుర్రాళ్లను తప్పుదోవ పట్టిస్తోందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో ఆమె పోలీసుల విచారణను సైతం ఎదుర్కొంటున్నారు. ఇప్పుడామె బాటలోనే తెలుగుహీరోయిన్ అనన్య నాగళ్ల కూడా సబ్‌స్క్రిప్షన్ అంటూ తెగ హడావుడి చేస్తోన్నట్లుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ, ఆమె పేజీకి వెళ్లి చూస్తే, ఆ ఆప్షన్‌కనిపించడం లేదు. దీంతో వ్యవహారమంతా గందరగోళంగా మారింది. ఈ విషయంలో తనని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారని భావించిన అనన్య నాగళ్ల తాజాగా తన ఇన్‌స్టా వేదికగా ఈవిషయమై క్లారిటీ ఇచ్చారు. "నేనుఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారానా అభిమానులకు, ప్రజలకుదగ్గర కావడం కోసం మాత్రమే నేను ఈ ఆప్షన్ ఎంచుకున్నాను తప్పితే, ఇతరత్రా వాటి కోసం కాదు. ఈ ఆప్షన్ ద్వారా నా జీవితంలో నాకు జరిగినవి, జరుగుతున్నవి ప్రజలకు తెలియజేసి నాకు తోచిన విధంగా అందరికీ సహాయపడాలనే సదుద్దేశంతోనే నేను సబ్‌స్క్రిప్షన్ ఎంచుకున్నాను. ఈ సబ్‌స్క్రిప్షన్ పెట్టినప్పుడే నేను ఏమనుకున్నానంటే.. రెగ్యులర్‌గా అందరితో కాంటాక్ట్‌లో ఉండాలి, కనెక్ట్ అవ్వాలి.. అలాగే ఒకరికొకరం కమ్యూనిటీగా ఉంటూ గ్రో అవ్వాలనేది నా ఉద్దేశ్యం. నాకు లైఫ్‌లో యూస్‌ఫుల్ అయిన ఎక్స్‌పీరియన్సెస్, ప్రాక్టీసెస్, నా డైలీ రొటీన్ మీతో షేర్ చేయాలి. అండ్ మీ దగ్గర నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవాలని నేను అనుకున్నాను. అంతేకాదు, ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చిన అమౌంట్‌తో మంత్లీ సొసైటీకి ఏదైనా చిన్న హెల్ప్ చేద్దామనేది నా మోటో" అని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ వీడియోలో ఆమె ఓ టిప్ కూడా చెప్పారు. 'ఓం నమః శివాయ' అనే మంత్రాన్ని 21డేస్ 108 టైమ్స్ డైలీ జపిస్తే, మనకే తెలియకుండా మనకి చాలా పీస్‌ఫుల్‌గా ఉంటుందని, యాంగ్జైటీ తగ్గుతుందని, మెంటల్లీ కామ్ అయిపోతుందని ఆమె ఇందులో తెలిపారు. ఇలాంటి విషయాలతో పాటు, నా షూటింగ్స్‌కు సంబంధించి కొన్ని ఎక్స్‌క్లూజివ్ విశేషాలు తెలిపేందుకే సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ తీసుకున్నట్లుగా అనన్య నాగళ్ల క్లారిటీ ఇచ్చారు.

## కృష్ణావతారం చిత్రంలో సత్యభామగా సంస్కృతి జయాన





ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ మనవరాలు సంస్కృతి జయనా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. రాజకీయ, వ్యాపార నేపథ్యం ఉన్న ఆమె సినిమాల్లోకి రావడం విశేషం. కమర్షియల్ బాలీవుడ్ సినిమాతో కాకుండా భక్తి నేపథ్యం ఉన్న పౌరాణిక చిత్రం 'కృష్ణావతారం పార్ట్-1: ది హార్ట్' చిత్రంతో ఆమె వెండితెరకు పరిచయమవుతున్నారు. ఇందులో ఆమె శ్రీకృష్ణుని భార్య సత్యభామ పాత్రలో కనిపిస్తున్నారు. కేవలం ఒక పాత్రలా కాకుండా.. ఈ కథ మొత్తం సత్యభామ కోణంలోనే సాగుతుండటం గమనార్హం. ఇందులో సిద్ధార్థ్ గుప్తా శ్రీకృష్ణుడిగా నటిస్తుండగా.. రాధగా సుస్మితా భట్, రుక్మిణిగా నివాసిని కృష్ణన్ నటిస్తున్నారు. హార్దిక్ గజ్జర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 7న థియేటర్లలో విడుదల కానుంది. నటిగా కృష్ణావతారం ఆమెకు తొలి చిత్రం. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా 3.5 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. సంస్కృతి జయనా నటి మాత్రమే కాదు. సక్సెస్‌ఫుల్ వ్యాపారావేత్త కూడా. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో నటన-నృత్యంలో శిక్షణ పొందారు. 16 ఏళ్ల వయసులోనే తన సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను ప్రారంభించి జిమ్మీ చూ, బొట్టెగా వెనెటా వంటి గ్లోబల్ బ్రాండ్‌లతో కలిసి పని చేసిన అనుభవం ఆమెకు ఉంది.

## చంటిగాడు లోకల్.. పూరీ జగన్నాథ్ జర్నీపై విజయ్ సేతుపతి పవర్‌ఫుల్ మెసేజ్



పవర్ ఫుల్ మాస్ డైలాగ్స్‌తో మెసేజ్‌తోపాటు ఎంటర్‌టైన్‌మెంట్ అందించే డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు పూరీ జగన్నాథ్. పవన్‌కల్యాణ్, రవితేజ, మహేశ్ బాబు, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఇలా ఎంతోమందికి బ్రేక్ ఇవ్వడమే కాదు ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టాడు ఈ డాషింగ్‌డైరెక్టర్. 1) సిటీకి ఎంతోమంది కమిషనర్లు వస్తుంటారు.. పోతుంటారు.. చంటిగాడు లోకల్.. 2) ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్యా బుల్లెట్ దిగిందా లేదా..? 3) పది మందిని మోసం చేస్తే ఎంతో కొంత బాగుపడతావ్.. నిన్ను నువ్వు మోసం చేసుకుంటే సంకనాకి పోతావ్.. 4) రేప్ చేశామని ఒప్పుకునే దమ్ము మాకుంది.. మమ్మల్ని శిక్షించే ధైర్యం మీకుందా..? అంటూ క్లాస్, మాస్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే ఇలాంటి డైలాగ్స్ ఎన్నో రాసి ప్రేక్షకులను ఆలోచింపజేయడం ఒక్క పూరీకే సాధ్య మవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇండస్ట్రీకి బ్లాక్ బస్టర్స్ హిట్టు వన్ ఆఫ్ ది లీడింగ్ డైరెక్టర్లలో ఒకరిగా నిలిచి నపూరీ సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి 26సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా పూరీతో కలిసి పనిచేస్తున్న యాక్టర్ విజయ్‌సేతుపతి ఓ మెసేజ్‌ను అందరితో పంచుకున్నాడు. సినిమాతో 26 ఏండ్లుగా ప్రయాణం సాగించడం కేవలం మైల్‌స్టోన్ మాత్రమే కాదు.. ఇది ధైర్యం, ధృఢ విశ్వాసం, నిర్భయమైన స్వరంతో నిర్మించబడ్డ వారసత్వం. ప్రియమైన పూరీ సార్ మీతో 'స్లమ్ డాగ్-33 టెంపుల్ రోడ్'కు పనిచేయడం ఆనందంగా ఉంది. జోన్లను దాటి చూపించే దర్శకుల కోసం ఎదురుచూస్తుంటాం. మీరు ఆ పనిని అవిశ్రాంతంగా పూర్తి చేశారు. ఈ సినిమా కోసం పనిచేస్తున్న మాకందరికీ స్లమ్ డాగ్-33 టెంపుల్ రోడ్ చాలా ప్రత్యేకమైనదిగా గుర్తు పెట్టుకునేలా ఉంటుంది. ప్రభావవంతమైన స్టోరీ టెల్లింగ్‌తో మీ విజయ పరంపరను కొనసాగించాలని ఆశిస్తున్నానని.. పూరీతో లొకేషన్‌లో తీసిన వర్కింగ్ స్టిల్స్‌ను షేర్ చేస్తూ ట్వీట్ చేశాడు విజయ్ సేతుపతి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215